# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం । 21 । అక్టోబర్ । 2023 । పేజీలు : 13




## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

### –ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్

**ఖమ్మం, అక్టోబర్ 20(మనం న్యూస్):** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, అదేవిధంగా షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21 నుంచి 31 వరకు వారోత్సవాలు నిర్వహించబడుతాయని, ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (3) ఫోటోలు, తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈ నెల 23వ తేదీలోపు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10–8 సైజ్ ఫోటోలను పిఆర్వోకు అందజేయాలన్నారు. అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన, ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2022 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు) తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. మరిన్ని వివరాల కోసం 8712659256 నెంబర్ ద్వారా పీఆర్ఓ ను సంప్రదించాలన్నారు.



# బందిపోట్లు కాము మేము

- బరాబర్ పట్టపగలు మీ ముందొచ్చాం..
- విజయం సాధించి తీరుతాం
- ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మల వెల్లడి

నగరంలో విస్తృత పర్యటన

**ఖమ్మం, అక్టోబర్ 20(మనం బ్యూరో):** బందిపోటు తాము కామని, బరాబర్‌గా పట్టపగలు మీ ముందొచ్చామని మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం పట్టణ సీనియర్ నాయకులు వాసిరెడ్డి వెంకట వెంకట చౌదరి నివాసంలో శుక్రవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మల మాట్లాడారు. టిడిపి కార్యాలయ ప్రాంతంలోని దాదాపు 200 కుటుంబాలు తుమ్మల గెలుపుకు కృషి చేస్తామని మద్దతు పలికారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టేందుకే తాను వచ్చానని, మీ పిల్లలు విదేశాలలో ఉంటే 2లో..

## ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలనే

# ఉద్దేశంతోనే పని చేశా..

### రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ





**ఖమ్మం, అక్టోబర్ 20(మనం బ్యూరో):** ఖమ్మం నగర ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడేలా, ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ నేటి వరకు పని చేశానని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలోని 10వ డివిజన్ నందు ఓ ప్రైవేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ మాట్లాడారు..ఖమ్మం నగర అభివృద్ధి మాత్రమే ఆకాంక్షించానని పేర్కొన్నారు.రాష్ట్ర మంత్రి గా ఉన్న కూడా ఖమ్మం నగరం పైనే అత్యధిక ఫోకస్ పెట్టి హైద్రాబాద్ మహానగరం లో వస్తున్న పనులన్నీ ఇక్కడ అమలు చేశానన్నారు. అభివృద్ధి చేసినం అని భావించకుండా ఇదే నగరంలో సైకిల్ పై ఇంటింటికీ వెళ్ళి వాళ్ళ సమస్యలు క్షేత్ర స్థాయిలో వెళ్ళడం ద్వారానే పారిశుధ్యం సమస్యకు సమూలంగా పరిష్కరించగలిగానన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా యువత కోసం ఇక్కడ ఐటీ హబ్ నిర్మించి ప్రత్యక్ష, పరోక్షం గా వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. నా చేతిలో ఉన్న ప్రతి పనిని చేయడంతో పాటు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అండగా ఉన్నానన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ బ్రహ్మాండంగా గెలుపొందుతుందని, ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని ప్రజలు గుండెల్లో ఉంచుకున్నారని వివరించారు. ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సరిపుడి రమాదేవి సతీష్, డివిజన్ అద్యక్షుడు పాషా, వంగవీటి శ్రీను, పారా నాగేశ్వర రావు, తాళ్లూరి దిలీప్, జాబిశెట్టి శ్రీనివాస్, అప్పారావు, పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎంల రాండమైజేషన్ ప్రక్రియ ప్రారంభం

### నియోజకవర్గాలకు బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్‌ల కేటాయింపు

### కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం, అక్టోబర్ 20(మనం బ్యూరో):** జిల్లాకు కేటాయించిన ఇవిఎం ల మొదటి రాండమైజేషన్ ప్రక్రియను నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు కేటాయించిన బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్ లను మొదటి రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా జిల్లాలోని నియోజకవర్గాలకు కేటాయించనున్నట్లు తెలిపారు. జిల్లాకు ఎన్నికల సంఘం నుండి 3002 బ్యాలెట్, 2390 కంట్రోల్ యూనిట్లు, 2343 వివిప్యాట్లు కేటాయించగా, ఫస్ట్ లెవల్ చెకప్ తర్వాత 2899 బ్యాలెట్, 2289 కంట్రోల్ యూనిట్లు, 2242 వివిప్యాట్ లు పనిచేయునవి గుర్తించి వాటిని జెడ్పి లోని గోడౌన్ లో పటిష్ట బందోబస్తు తో భద్రపరచామన్నారు. జిల్లాలో 1455 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఖమ్మం నియోజకవర్గ పరిధిలో



355, పాలేరులో 289, మధిరలో 268, వైరాలో 252, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 291 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. మొదటి రాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలను బట్టి బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు తో పాటు బఫర్ గా 25 శాతంతో, వివిప్యాట్లు సంఖ్యతో పాటు బఫర్ గా 40 శాతం కేటాయించనున్నట్లు ఆయన అన్నారు. మొదటి రాండమైజేషన్ వచ్చిన ఇవిఎం లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ నుండి 2లో..

# చిన్న చిన్న అభిప్రాయబేధాలను సరిచేశాను

- ఎంపీ రవిచంద్ర
- కేసీఆర్ సభను విజయవంతం చేయండి
- వనమా ఘన విజయానికి తామంతా అంకితభావంతో పని చేస్తాం




**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 20 (మనం ప్రతినిధి):** కొత్తగూడెం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో ముందుకు సాగుతున్నామని, చిన్న చిన్న అభిప్రాయబేధాలను సరి చేయడం జరిగిందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు నిర్ణయించిన బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఘన విజయానికి తామంత అంకితభావంతో ముందుకు సాగుతామన్నారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జిగా వ్యవహరిస్తున్న ఎంపీ రవిచంద్ర శుక్రవారం సాయంత్రం కొత్తగూడెం తెలంగాణ భవన్ లో మునిసిపల్ ఛైర్మన్ కాపు సీతామహాలక్ష్మి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో భేటీ అయ్యారు. సుమారు 3గంటల పాటు జరిగిన ఈ సమావేశం అనంతరం ఎంపీ రవిచంద్ర పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలు సర్ధార్ పుటం పురుషోత్తం రావు, విష్ణుమూర్తిలతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ, వనమా భారీ ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. కొత్తగూడెంలో వచ్చే నెల 5వ తేదీన జరిగే బీఆర్ఎస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్ సభను విజయవంతం చేసేందుకు గాను కౌన్సిలర్స్,నాయకులకు బాధ్యతలు అప్పగించడానికి సమావేశమయ్యామని చెప్పారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రముఖ నాయకుడు భీమా శ్రీధర్ మాట్లాడుతూ, కేసీఆర్, రవిచంద్రల నాయకత్వంలో వెంకటేశ్వరరావు గెలుపునకు తామందరం కలిసికట్టుగా చిత్తశుద్ధితో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ సునామీలో బీఆర్ఎస్ గల్లంతే...!

**– ఉమ్మడి జిల్లాలోని పది స్థానాల్లో గెలుపు మాదే**

**– జిల్లా మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరు సరికాదు**

**– పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి**



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 20(మనం న్యూస్):** ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాల సునామీలో బీఆర్ఎస్ గల్లంతు కాబోతోందని ఆ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని సాయి గణేష్ నగర్ రోడ్ నంబర్ 8లో ఏర్పాటు చేసిన తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సారథ్యంలో పాలేరు, ఖమ్మం నియోజకవర్గాలతో పాటు మిగిలిన ఎనిమిది నియోజకవర్గాల్లో విజయం సాధిస్తామని తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లో స్థానిక నాయకత్వాన్ని సమన్వయం చేసుకుని ప్రచారం చేస్తారని తెలిపారు. మొత్తం పది స్థానాల్లోనూ హస్తం హవానే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక జిల్లా మంత్రి తీవ్ర వ్యాఖ్యలకు తెగబడుతున్నారని విమర్శించారు. బందిపోట్లు అనే పదజాలాన్ని ఉ పయోగిస్తున్నారని, పట్టపగలు ప్రజల సమక్షంలో చేరికలు జరుగుతుంటే ఆయన అలా ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు. అహంకార తీరును తట్టుకోలేకనే రఘునాథపాలెం ఎంపీపీ భూక్య గౌరీ కాంగ్రెస్ గూటికి చేరారని, మరింత మంది జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు రాబోతున్నారని అన్నారు. ఆ పార్టీ ఎమ్మెల్యేల తీరు కూడా సరిగా లేదని విమర్శించారు. ప్రజలు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్రనాయకులు, జిల్లా నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు, ఇతర ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపి నామ చొరవతో దశాబ్ద కాల సమస్యకి పరిష్కారం

## శాలువా కప్పి సన్మానించిన రైతులు



**ఏన్కూరు, అక్టోబర్ 20(మనం న్యూస్):** దశాబ్దకాలంగా సొంత భూమి పై హక్కులు లేక అధికారులు పత్రాలు ఇవ్వక ఇబ్బంది పడుతున్న తమ సమస్యలను ప్రత్యేక చొరవ తీసుకుని పరిష్కారం చేయించిన లోకసభ బిఆర్ఎస్ పక్ష నాయకుడు ఖమ్మం ఎంపి నామ నాగేశ్వరావు మా దేవుడు అని రైతులు కొనియాడారు. శాలువ కప్పి సన్మానించారు. ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం కేంద్రం లోని రైతులు శుక్రవారం ఎంపీ నామ వస్తున్నారని తెలుసుకుని పెద్ద ఎత్తున కదిలి వచ్చారు. వారంతా సన్న, చిన్నకారు రైతులు. తల్లాడ, ఏన్కూరు సరిహద్దుల్లో వారికి సాగు భూమి ఉంది. సాగు చేస్తున్న అధికారులు సాంకేతిక కారణాలు చూపి పాస్బుక్ లు ఇవ్వలేదు. పక్క పక్కనే ఉన్న తల్లాడ, ఏన్కూరు రెవెన్యూ అధికారులు ఎవరికి వారు తమ పరిధిలో ఈ భూములు లేవంటూ చెప్పారు. రికార్డ్ లో కూడా నమోదు చేయలేదు. ఈ నేపథ్యంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, రైతులు ద్వారా సమస్యలు తెల్సుకున్న ఎంపీ నామ నాగేశ్వరరావు కలెక్టర్ దృష్టికి స్వయంగా తీసుకెళ్లారు. సమస్యను పరిష్కారించాలని సూ చించారు. ఎంపీ కృషితో స్పందించిన కలెక్టర్ వీపీ గౌతమ్ సర్వే చేయించి ఏన్కూరు రెవెన్యూ కార్యాలయం ద్వారా పాస్బుక్లు ఇప్పించారు. దీంతో రైతుల ఆనందానికి అవధులు లేవు. ఏన్కూర్ పర్యటనలో ఉన్న ఎంపీ నామ నాగేశ్వరరావు ను కలిసి కొన్నేళ్ళ సమస్యను పరిష్కరించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నామ వెంట వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, వైరా అసెంబ్లీ బి.ఆర్.ఎస్ అభ్యర్థి మదన్ లాల్, రైతు బందు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర రావు, బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సురేష్, ఏన్కూరు బిఆర్ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షులు సైదులు, వైరా మార్కెట్ కమిటి చైర్మన్ పసుపులేటి మోహన్ రావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, వనవమా విశ్వేశ్వరరావు, మోరాంపూడి ప్రసాద్ రావు, కాపా మురళి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లాలు నాయక్, గార్ల ఒడ్డు ఉప సర్పంచ్ పఠాన్ మజీద్ ఖాన్, మాజీ ఎంపిటీసీ ఎస్ వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు బాజి, వినోద్ నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, కాళేశ్వరరావు ఉన్నారు.

# పరిపాలనలో క్షేత్ర స్థాయి అనుభవానికి ప్రాధాన్యత : కలెక్టర్



**ఖమ్మం, అక్టోబర్ 20(మనం బ్యూరో):** పరిపాలనలో క్షేత్ర స్థాయి అనుభవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని గ్రామాల్లో సామాజిక ఆర్థిక స్థితిగతులపై అనుభవపూర్వమైన అభ్యాసానికి వచ్చిన భారత ప్రభుత్వ సెంట్రల్ సెక్రెటరియేట్ సర్వీసెస్ కు చెందిన 2022 బ్యాచ్ కు చెందిన అసిస్టెంట్ సెక్షన్ అధికారులతో కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్, వారి క్షేత్రస్థాయి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయి అవగాహనకు జిల్లాలో ఈ నెల 16 నుండి 20 వరకు గ్రామాల్లో పర్యటించి గ్రామీణ సామాజిక, ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేసినట్లు వారు కలెక్టర్ కు తెలిపారు. ప్రభుత్వ పథకాల లబ్ది ప్రజలకు చేరుతున్నట్లు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందుతున్నట్లు వారు వివరించారు. స్వయం సహాయక బృందాలు క్రియాశీలకంగా ఉన్నట్లు వారు కలెక్టర్ తో అన్నారు. ఐదుగురు చొప్పున సహాయ సెక్షన్ అధికారులు సభ్యులు గల 5 బృందాలు బోనకల్ మండలం ముష్టికుంట, కూసుమంచి మండలం గట్టుసింగారం, వైరా మండలం విప్పలమడక, కొనిజర్ల మండలం గుబ్బకుర్తి, సింగరేణి మండలం భాగ్యనగర్ తండాల్లో క్షేత్రస్థాయి అధ్యయనం చేశారు. పథకాల లబ్ది, చిట్టచివరి లబ్దిదారునికి అందేలా చూడాలన్నారు. అమలులో సమస్యలను అధిగమించే చర్యలు చేపట్టాలన్నారు. అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్డీఓ విద్యాచందన, కేంద్ర సెక్రెటరియేట్ సర్వీస్ అసిస్టెంట్ సెక్షన్ అధికారులు ఉన్నారు.

# బందిపోట్లు కాము మేము

(మొదటి పేజీ తరువాయి)



మీరు ఇక్కడ ప్రశాంతంగా ఉండాలనేదే నా కోరిక అని, గత కొన్నేళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ఎంతో భయాందోళనతో జీవనం సాగిస్తున్నారని, ఆ భయాన్ని పారదోలి ఎందాకైనా మీ వెంట ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్, మాజీ ఎంఎల్సి బాలసాని లక్ష్మీనారాయణ, నాయకులు సాదు రమేష్ రెడ్డి, కమర్థపు మురళి, చావా నారాయణరావు, పొట్ల వీరేంద్ర, దీపక్ చౌదరి, జంగం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**మాజీ కార్పొరేటర్ కాంగ్రెస్‌లో చేరిక**

ఖమ్మం పట్టణంలో బిఆర్ఎస్‌కు చెందిన మాజీ కార్పొరేటర్ కుమ్మరి ఇందిర బిఆర్ఎస్‌వీడి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బాలసాని. లక్ష్మీనారాయణ, సాదు రమేష్ రెడ్డి, దీపక్ చౌదరి, మురళి,, చావ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ కార్పొరేటర్లను కలిసిన తుమ్మల**

ఖమ్మంలోని మూడో డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్‌ని ఆయన నివాసంలో తుమ్మల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మం పట్టణ 8 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ లకావత్ సైదులు నివాసంలో తుమ్మల కలిశారు. ఆయన సమక్షంలో వివిధ పార్టీల డివిజన్ కమిటీ నాయకులు. కాంగ్రెస్‌లో చేరారు. ఖమ్మం పట్టణ 27 డివిజన్ కార్పొరేటర్ దొడ్డ నగేష్‌ని మర్యాదపూర్వకంగా తుమ్మల నాగేశ్వరరావు కలిశారు.

**ప్రముఖ వ్యాపారవేత్త నాగేశ్వరరావును కలిసిన తుమ్మల**

ఖమ్మం పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త బొల్లి శెట్టి నాగేశ్వరరావును తుమ్మల మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మల హాజరై ప్రసంగించారు. ఈ సమావేశంలో 20 కుటుంబాలు ఏకగ్రీవంగా తుమ్మలని బలపరుస్తూ నిర్ణయం తీసుకున్నారు. అనంతరం తుమ్మల మాట్లాడుతూ ఈ గడ్డ ఉద్యమాల గడ్డ అని, బ్రిటిష్ వారితో పోరాటంలో గాని నిజాం నవాబులపై పోరాటంలో గాని వెనకాడని గడ్డ అని, ఈ ప్రాంతంలో సైకోలకు శాడిస్టులకు తావు లేదని, ఈ ప్రాంత ప్రజల ఆత్మగౌరవంతో బతకాలని, ఎవరికి భయపడే ప్రసక్తి లేదని అన్నారు. నెల తర్వాత మన ప్రభుత్వం వస్తుందని, వీరికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు.

**కాంగ్రెస్‌లో చేరిన మామిళ్లపల్లి రాంబాబు**

ఖమ్మం పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పట్టణ కార్యదర్శి మామిళ్ళపల్లి రాంబాబు తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బాలసాని లక్ష్మీనారాయణ, సాధు రమేష్ రెడ్డి, రమేష్ గౌడ్, కమర్తపు. మురళి తదితరులు పాల్గొన్నారు.

**త్రీటౌన్‌లో బైక్ ర్యాలీ**

ఖమ్మం పట్టణంలోని బోసు బొమ్మ సెంటర్ నుండి పంపింగ్ వెల్ రోడ్డు వరకు శుక్ర వారం నిర్వహించిన బైక్ ర్యాలీలో తుమ్మల నాగేశ్వర రావు పాల్గొన్నారు. వల్లపు ఉపేందర్ లక్కీ డీజే కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

**సోమ్లా నాయక్‌ను కలిసిన తుమ్మల**

కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గిరిజన బిడ్డ సోమల నాయక్‌ని వారి ఇంటికి వెళ్లి తుమ్మల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సోమల నాయక్ కుమారులు రామకృష్ణ, రాజు నాయక్, అల్లుడు చంద్రభాహణ, కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వరరావు, నాయకులు జంగం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎంల రాండమైజేషన్ ప్రక్రియ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

తీసి, గట్టి పోలీస్ భద్రతతో సంబంధిత నియోజకవర్గాల్లో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూంలకు తరలించనున్నట్లు ఆయన తెలిపారు. 3 సార్లు రాండమైజేషన్ ప్రక్రియ చేపట్టి, మూడవసారి చేపట్టిన ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల అంగీకారంతో కలెక్టర్ ఆమోదించారు. సత్తుపల్లి పట్టణంలో 190 వ నెంబర్ పోలింగ్ కేంద్రంలో ఈ నెల 4న తుది పబ్లికేషన్ పిదప 16 వందల పైచిలుకు ఓటర్లు ఉండగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఆక్జిలరి పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ప్రచారం ప్రారంభం అయినందున ప్రచార అనుమతులకు సువిధ పోర్టల్ లో 48 గంటల ముందుగా దరఖాస్తులు చేయాలన్నారు. ఎన్నికల్లో అభ్యర్థుల వ్యయ నియంత్రణకు ప్రచార ఖర్చులు ఖరారుచేయనున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్ల జాబితా ఇవ్వాలన్నారు. సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, అందరికి అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. క్రొత్త ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు అక్టోబర్ 30 వరకు సమయం ఉన్నట్లు, ఇంకనూ నమోదు కానీ ఓటర్లు ఉంటే, వెంటనే నమోదు చేయించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి రాజేశ్వరి, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పసునూరి శ్రీనివాస్, బీజేపీ పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్‌పి. విద్యాసాగర్, సిపిఐ(ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పి. దుర్గాప్రసాద్, ఎన్. సత్యంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి జి. కృష్ణ, టిడిపి పార్టీ ప్రతినిధి కె. కరుణాకర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురాక్రమణ దాడులను ఖండించండి

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 20 (మనం న్యూస్):** సిపిఎంఎల్ ప్రజాపందా పాలేరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండలం, పిండిప్రోలు గ్రామంలో ఇజ్రాయిల్ దురాక్రమనకు నిరసనగా నల్లజెండాలు చేతబట్టి పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ కు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో ఇజ్రాయిల్ దిష్టిబొమ్మను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎంఎల్ ప్రజాపందా పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య మాట్లాడుతూ,హిట్లర్ యూధి జాతిని అంతమొందించాలని చూసినప్పుడు వారికి ఏ దేశము ఆశ్రయము ఇవ్వకపోతే, ప్రపంచ దేశాల అభ్యర్థన మేరకు ఇశ్రాయేలీయులకు ఆశ్రయము కల్పించిన వారు పాలస్తీనీలని, అలాంటి పాలస్థానీయులను అంతమందించటమే లక్ష్యంగా అమెరికా అండదండలతో 1948 నుండి ఇప్పటివరకు దురాక్రమణ యుద్ధం చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఐక్యరాజ్యసమితి వెంటనే చర్చలు జరిపి పాలస్తీనాలో శాంతిని నెలకొల్పా లని ఆయన అన్నారు. పాలస్తీనియులకు స్వయం పాలిత ప్రాంతాన్ని గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ ప్రజాబంధు జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శివలింగం, జిల్లా నాయకులు మలీదు నాగేశ్వరరావు, పార్టీ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు రాయల రవికుమార్, పార్టీ డివిజన్ నాయకులు ఆరింపుల వెంకన్న, ఏర్ల వెంకట అప్పారావు, పార్టీ మండల నాయకులు పోలిపుంగు



ఉప్పలయ్య, పి ఓ డబ్ల్యు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజన, పి వై ఎల్ పాలేరు డివిజన్ అధ్యక్షులు గోకినపల్లి నరేష్, పరిక పల్లి మధు, తేనె బాబు, కలపాల జయమ్మ, నరేష్, నామ అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# అవకాశవాద పార్టీలను ఓడించాలి

...మతతత్వ బిజెపికి బిఆర్ఎస్ బి టీం
...అభివృద్ధి పేరుతో ఆర్థిక దోపిడీ
...సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

**మణుగూరు, అక్టోబర్ 20 (మనం న్యూస్) :** కేంద్రంలో బిజెపి ,రాష్ట్రంలో బిఆర్ఎస్ అవకాశవాద పార్టీలను ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక శ్రామిక భవనంలో బొల్లం రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యలను గాలికొదిలి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారమే పరమావధిగా పని చేస్తుందని అన్నారు. అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం బిఆర్ఎస్ పార్టీ బిజెపికి బీటింగా పనిచేస్తుందన్నారు. కేంద్రంలో బిజెపికి రాష్ట్రంలో బిఆర్ఎస్ కి అధికారాలు చేజారకుండా ఉండేందుకే కేసీఆర్ అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఏజెన్సీలో పకృతి సంపద ను లూటీ చేస్తూ ఇసుక మాఫియా పేరుతో దోపిడీ జరుగుతుందన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూదందా సెటిల్మెంట్లు తో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. దళిత బంధు పథకం పారదర్శకత పాటించకుండా అధికార పార్టీ నాయకులు అమ్ముకున్నారని అన్నారు. కోట్ల రూపాయల అభివృద్ధి పేరుతో ఆర్థిక దోపిడీ జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఆరంభ సూరత్వంగా మారాయి అన్నారు అమలు చేయడంలో కెసిఆర్ ప్రభుత్వం విఫలమైందన్నారు అర్హులైన లబ్ధిదారులకు అందించడంలో అవినీతి జరిగిందన్నారు గృహలక్ష్మి పథకం అమలు చేయడంలో అపహాస్యమైందన్నారు అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించి లన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఆరకోరగా నిర్మించినప్పటికీ



నివాసయోగ్యంగా లేవన్నారు బిజెపి టిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మండల కార్యదర్శి కోడిశాల రాములు, సత్ర పల్లి సాంబశివరావు, టీవీ ఎం వి ప్రసాద్, ఉపతల నరసింహారావు, నందం ఈశ్వరరావు, సుధాకర్ ,మడి నరసింహారావు, పిట్టల నాగమణి, రాజు ,సత్యవతి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడే వ్యక్తులకు టికెట్ కేటాయించాలి

## ...ఇల్లందు టీడీపీ నేతల డిమాండ్

**ఇల్లందు, అక్టోబర్ 20 (మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గంలో టిడిపి బలంగా ఉందని, పార్టీ కోసం కష్టపడిన వ్యక్తులకే టికెట్ కేటాయించాలని నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ వంశీ పేర్కొన్నారు. ఏ పార్టీ తోనూ పొత్తులు ఉన్నా ఇల్లందు టికెట్ టిడిపికే కేటాయించాలని కోరారు. మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు కొండపల్లి రాంచందర్ రావును కలిసి పూర్తిగా పార్టీ పరిస్థితులు వివరించారు. నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉందని, ఇక్కడ 2009లో పార్టీ అభ్యర్థి గెలిచారని, 2014లో రెండో స్థానంలో నిలిచామని, అలాగే 2018లో తమ సహకారంతోనే కాంగ్రెస్ అభ్యర్థి గెలిచారని, ఇప్పుడు కూడా రాష్ట్రంలో సభ్యత్వాలలో ఇల్లందు ముందు వరసలో ఉందని అన్నారు. అందుకే ఇల్లందులో తప్పకుండా అభ్యర్థిని బరిలో ఉంచాలని వారికి విజ్ఞప్తి చేశారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడే వ్యక్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని, అనునిత్యం పార్టీకి సేవ చేస్తూ పార్టీ అభివృద్ధిలో తోడ్పాటు అందించే వారికి టికెట్ ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టియన్యస్యఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు, ఇల్లందు



పట్టణ అధ్యక్షులు పాలమాలు బాలకృష్ణ, ఇల్లందు మండల సీనియర్ నాయకులు కారు నర్సన్న పాల్గొన్నారు.

# సరస్వతి పూజలో పాల్గొన్న విద్యార్థులు

## – ఘనంగా అక్షరాభ్యాసం

**కూసుమంచి,అక్టోబర్ 20(మనం న్యూస్):** కూసుమంచి మండల కేంద్రంలో శ్రీ దుర్గా మాత 14 వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కూసుమంచి గౌడ సంఘం ఆధ్వర్యంలో 6వ రోజు సరస్వతి దేవిగా దర్శనం పిల్లలు సరస్వతీ పూజలో పాల్గొనగా అక్షరాభ్యాసం చేశారు. కమిటీ సభ్యులు అరవపల్లి కోటయ్య ,బోడపట్ల నరేష్, అరవపల్లి ఉపేందర్, అర్వపల్లి మహేష్ వంగాల ఉపేందర్ , అరవపల్లి వెంకన్న, అర్వపల్లి నాగరాజు , నవ చందు గౌరోజు , శ్రీకాంత్ ఆచారి ,కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది ,అమ్మవారి పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగినాయి ,గ్రామంలోని భక్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.



## బిఆర్ఎస్ నాయకుల గ్రామ గ్రామాన ప్రచారం

### – కందాల గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్న నాయకులు



**కూసుమంచి, అక్టోబర్ 20(మనం న్యూస్):** ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం గ్రామాలలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య ఆధ్వర్యంలో కందాల గెలుపే లక్ష్యంగా మండలంలోని నాయకులు అందరూ ఐక్యంగా ముందుకు కదిలినారు , మండలంలోని అన్ని గ్రామాలలో కందాల గెలుపు కోసం ప్రచారం చేస్తున్నారు , సంధ్యతండా, లాల్సింగ్ తండ, గైగొల్లపల్లి, బోడియతండా ఆయా గ్రామాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి బిఆర్ఎస్ మేనిఫెస్టో పై అవగాహన కల్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆసిఫ్ పాషా ఆయా గ్రామ సర్పంచులు ఎంపిటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు మరియు మొదలైన ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రుల్లో కుంకుమ పూజ

**పాల్వంచ , అక్టోబర్ 20 (మనం న్యూస్):** ఆరవ రోజు ఘనంగా సరస్వతి దేవి అవతారం రోజున కుంకుమ



పూజలు ఘనంగా జరిగాయి. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మద్దినేని నవీన్ కుమార్, బబ్లు, ప్రేమ్ బుడ్డి, రాకేష్, భరత్, మణిదీప్, లిఖిత, రవితేజ, శిరీష, స్వాతి రెడ్డి మరియు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ సీనియర్ నాయకురాలు మృతి

### – నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 20(మనం న్యూస్):** ఖమ్మం రూరల్ మండలం ఏదుల పురం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు.. సిపిఐ పార్టీ సీనియర్ నాయకురాలు కామ్రేడ్ ఘనపరపు సంగమ్మ గత కొంతకాలంగా మంచానికే పరిమితమై శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ , జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ భౌతికకాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోటు మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. తాను పార్టీ కోసం కృషి చేయడమే కాకుండా తన కుమారులను కూడా అటువైపు నడిపించి ఆదర్శంగా నిలిచారన్నారు. ఆ కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసాని కల్పించారు. తొలుత సంగమ్మ కోరిక మేరకు ఆమె రెండు కళ్ళను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు దానం చేశారు. నివాళులర్పించిన వారిలో జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, ఓరుగంటి శేషగిరిరావు, ఏఐటియుసి జిల్లా సమితి సభ్యులు మేళ్లచెరువు గురవయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి ,ఘనపరపు ఉపేందర్ ,స్థానిక నాయకులు వెన్నం భాస్కర్, దండి రంగారావు ,వెంపటి సురేందర్ ,నంద్యాల నాగేశ్వరరావు, పొన్నెకంటి రామకృష్ణ, అఖిల్, చామకూరి నాగరాజు, రామనాథంపాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లోకి పలు కుటుంబాలు చేరిక

....మూడోసారి బిఆర్ఎస్ దే అధికారం ....రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**మణుగూరు, అక్టోబర్ 20 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సాంబయ్య గూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు సమక్షంలో కాంగ్రెస్‌కు చెందిన సుమారు 15 కుటుంబాల వారు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. బిఆర్ఎస్ గెలుపునకు అందరు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్ గారితోనే సాధ్యమని ఆయన అన్నారు. మాయ మాటలు చెబుతూ ఓట్ల కోసం వచ్చే పార్టీల నాయకులు తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పేదల కోసం ఏం



చేశారో అడగాలని అన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పినపాక,అక్టోబర్ 20(మనం న్యూస్) :** పినపాక మండలం జానంపేట జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 2001-2002 సంవత్సరం కు చెందిన పదవ తరగతి విద్యార్థులు శుక్రవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని జనంపేట పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకోవడం మించిన ఆనందం ఇంకోటి లేదని, స్కూల్లో చదువుకునే రోజుల్లో జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటే ఆ మధుర అనుభూతులే వేరు అంటూ మాట్లాడిన తీరు ఆనందభాష్పాలను కలిగించింది అని పూర్వ విద్యార్థులు అన్నారు. చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకునేందుకు పాఠశాలకు అవసరమయ్యే సామాగ్రి లేదా నగదు రూపంలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా అందించేందుకు మేము ముందుంటామని అన్నారు. అనంతరం గురువులకు సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, రాజు, బాబు వెంకటనారాయణ, అప్పారావు, సత్యం,



పూర్వ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

–సీఐ శివ ప్రసాద్

**పినపాక, అక్టోబర్ 20(మనం న్యూస్):** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ .బయ్యారం సీఐ శివ ప్రసాద్ హెచ్చరించారు . శుక్రవారం ఈ బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయన మాట్లాడుతూ దసరా సందడి నెలకొన్న అదనుగా మోసగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. అయితే ఆఫర్ లు ఇచ్చే కంపెనీ అసలైనదా, నకిలీదా అని ఒకటికి రెండు సార్లు నిర్ధారించుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడి డబ్బు కోల్పోతే 24 గంటల్లో సైబర్ క్రైం నంబర్ 1930కు కానీ డయల్ 100కు కానీ ఫోన్ చేసి అన్ని ఆధారాలు సమర్పించాలని కోరారు.



# హమాలీలకు విశ్రాంతిభవనం నిర్మించాలి

**కూసుమంచి, అక్టోబర్ 20(మనం న్యూస్):** కూసుమంచి మండల కేంద్రంలో మండల వ్యాప్తంగా ఉన్నటువంటి హమాలీలకు ప్రభుత్వం విశ్రాంతిభవనం నిర్మించాలని మండల అధ్యక్షులు కాంపాటి మధు, చావా వెంకటేశ్వర్లు, అరవ పెల్లి శ్రీను ప్రభుత్వాన్ని కోరారు. కూసుమంచిలో జరిగిన మండల స్థాయి జనరల్ బాడీ మీటింగ్ లో వారు మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా 500 మంది హమాలీలు ఉన్నామని, వ్యాపార పరంగా, రైతుల పరంగా, ప్రభుత్వ , ప్రైవేటుపరంగా, సందర్భాన్ని బట్టి హమాలీలుగా మేము సేవ చేస్తున్నామని తెలిపారు, హమాలీల సమస్యల గురించి చర్చించాలన్న యూనియన్ మీటింగ్లు పెట్టుకోవాలన్నాహమాలీల సమస్యల గురించి చర్చించాలన్న, యూనియన్ మీటింగ్ లు పెట్టుకోవాలన్న, మాకంటూ ఒక ఆఫీసు లేకపోవటం వలన ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు ,రాజకీయ నాయకులు, వివిధ పార్టీల నాయకులు ,ఆలోచించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నామని విజ్ఞప్తి చేశారు. రానున్న ఎన్నికల్లో మాకు న్యాయం చేసిన వారికి కచ్చితంగా సపోర్ట్ చేస్తామని హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో గోపి అనిల్, కొండ నాగేశ్వరరావు , చెరుకుపల్లి ఉపేందర్, నల్లగాటి నరేష్ ,కనకం గోపాల్ ,బండి నరేష్ ,గోపి రవి, గోపి సత్యం, గోపి వెంకన్న ,గోపి నాగేశ్వరరావు, మంద ఉప్పయ్య ,నలగాటి ఉపేందర్, పడిశాల వెంకన్న ,ఇరుగు బాలకృష్ణ , నల్లగాటి రాంబాబు ,గోపి కిరణ్ , దామల కిట్టయ్య, లింగ ,బండి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నుంచి బిఆర్ఎస్‌లో చేరికలు



**దమ్మపేట, అక్టోబర్ 19(మనం న్యూస్) :** దమ్మపేట పట్టణానికి చెందిన జనసేన పినపాక అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్, దమ్మపేట జనసేన 3వ వర్డ్ మెంబర్ యార్లగడ్డ శ్రీనివాస్ రావు, చిలుకబత్తుల యేసు బాబు యర్లగడ్డ యేసు బాబు గొర్రిపాటి చిన్ని , శుక్రవారంఅశ్వారావుపేట నియోజకవర్గ ఎంఎల్‌ఏ మెచ్చా నాగేశ్వరరావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట టౌన్ బిఆర్ ఎస్ అధ్యక్షులు యార్లగడ్డ బాబు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు ఆకర్షింప చేశాయని అందువల్లే తాము పార్టీ మారుతున్నామని, నియోజకవర్గంలో మెచ్చా చేసిన అభివృద్ధి చిరస్థాయిగా నిలిచిపోయేవని అన్నారు. ముఖ్యంగా దమ్మపేట టౌన్ లో చూసినట్లయితే ఎంతో అభివృద్ధి జరిగిందని, అందుకే నేడు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు.

## నాగుపల్లి లో డాన్స్ పోటీలు

**దమ్మపేట, అక్టోబర్ 20(మనం న్యూస్) :** దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలో విజయదశమి సందర్భంగా అరుణోదయ నాట్యమండలి ఆధ్వర్యంలో డాన్స్ పోటీలు నిర్వహించబడతాయని కమిటీ వారు తెలిపారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి 10000 రూపాయలు, రెండో బహుమతి 6000 రూపాయలు, మూడో బహుమతి 4వేల రూపాయలు ఎంట్రీ ఫీజు 500 రూపాయలు చెల్లించాలని వారు తెలియజేశారు. పోటీలు 21వ తారీకు రాత్రి నాగుపల్లి గ్రామంలో రామాలయం వద్ద నిర్వహించబడతాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని మండల కళాకారులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు,జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు స్థానిక నేతల పాల్గొంటారని వారు తెలిపారు.

## పాటల సీడీని ఆవిష్కరించిన విప్ రేగా కాంతారావు



**పినపాక, అక్టోబర్ 20(మనం న్యూస్):** పినపాక మండలం ఈ. బయ్యారం క్రాస్ రోడ్ లో రేగా గర్జన పాటల సిడిని ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ పాటల సీడీలు ఎంతో ఉపయోగపడే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గ్రామ గ్రామాన ప్రచారం ముమ్మరం చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి,ఎంపీపీ గుమ్మడి గాంధీ, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కోట మైసమ్మ జాతర ఏర్పాట్లు

– గోడ పత్రికను ఆవిష్కరించిన చైర్మన్, ఈవో

**కారేపల్లి రూరల్, అక్టోబర్ 20 (మనం న్యూస్) :** కారేపల్లి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువై ఉన్న కోట మైసమ్మ ఆలయంలో విజయదశమి రోజున ప్రారంభమయ్యే కోట మైసమ్మ జాతరకు సంబంధించి గోడ పత్రికను శుక్రవారం కోట మైసమ్మ ఆలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, దేవాదాయ శాఖ ఈవో వేణుగోపాలచార్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా రోజున ప్రారంభమయ్యే జాతరకు సంబంధించి భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించే క్రమంలో ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఐదు రోజులపాటు జరిగే జాతరకు వచ్చి భక్తులకు దైవ దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు పర్యవేక్షణకు సంబంధించి ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఐదు రోజులపాటు నిర్విరావ ంగా కొనసాగే జాతరకు వచ్చే ప్రజలకు వాహనాల పార్కింగ్ ఏర్పాటుతో పాటు ప్రత్యేకంగా వాహన పూజలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తవుతునా ్నయన్నారు. త్రాగునీటి సౌకర్యం వైద్య సదుపాయం ఆలయ పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల సైతం దేవాదాయ శాఖ సిబ్బందికి పోలీసులకు సహకరించాల్సిందిగా కోరారు. జాతర సమయంలో మద్యపాన నిషేధం, జంతుబలులు నిలిపివేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది పర్సా లలిత్ సాయికుమార్, మూడు మోహన్ పాల్గొన్నారు.



# ప్రత్యర్థులు చేసే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి

... సోషల్ మీడియా వేదికగా సమర్థవంతంగా పని చేయాలి
... అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
... బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు



**మధిర, అక్టోబర్ 20(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు , ఖమ్మం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య , రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం నాడు మధిర పట్టణంలోని వర్తక సంఘం కళ్యాణ మండపం నందు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ తాళ్లూరి హరీష్ బాబు, నియోజకవర్గ యువజన విభాగం కన్వీనర్ కూన నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా, యువజన విభాగాల సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నారు.ఈ సమావేశంలో ముదిగొండ, చింతకాని, బోనకల్, ఎర్రుపాలెం, మధిర రూరల్, మధిర టౌన్ నుండి సోషల్ మీడియా, యువజన విభాగాలకు చెందిన నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# మాటూరు లో ఆయుర్వేదిక్ హెల్త్ క్యాంపు

**మధిర, అక్టోబర్ 20(మనం న్యూస్):** మధిర మండలం పరిధిలో మాటూరు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఆయుర్వేదిక వైద్యాధికారి డాక్టర్ పాతూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రొంపిమళ్ల గ్రామంలో ఎంఎల్‌హెచ్‌పి ప్రదీప్ ఆధ్వర్యంలో శుక్రవారం హెల్త్ క్యాంపులు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ భాస్కరరావు మాట్లాడుతూ, బీపీ, షుగర్ల ను అశ్రద్ధ చేయవద్దని, వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వేసుకుంటూ, మధ్య మధ్యలో పరీక్షించుకుంటూ కంట్రోల్లో ఉంచుకోవలెను. అని శారీరక వ్యాయామంచేస్తూ, బరువును అదుపులో ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అవకాశం ఉన్నవారు ప్రతిరోజు స్విమ్మింగ్ నడక, రన్నింగ్ సైక్లింగ్ చేస్తూ పోషకాహారం తీసుకోవాలని ఆరోగ్య అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సత్యవాణి, శోభారాణి, సుజాత, ఝాన్సీ, ఆయుర్వేది క్యాంపౌండర్ శిరోమణి,సెక్రటరీ వైవికే రెడ్డి,ఆశా కార్యకర్తలు లక్ష్మి, జమలమ్మ, నాగలక్ష్మిపాల్గొన్నారు.



# సరస్వతి దేవి అలంకారంలో గణేష్ పాడు శ్రీ విజయ దుర్గ అమ్మవారు!

**దమ్మపేట, అక్టోబర్ 20(మనం న్యూస్):** దమ్మపేట మండలంగణేష్ పాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ విజయ దుర్గ అమ్మవారు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో మూలా నక్షత్రం రోజున సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సరస్వతి దేవిని దర్శించడానికి భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఆలయ పురోహితులు సింహాద్రి నాగేశ్వరరావు, కేతిముక్కల పవన్ శర్మ, తేజ, మురారి ల ఆధ్వర్యంలో మహిళలు, విద్యార్థులు పలువురు సామూహికంగా సరస్వతి పూజలు చేసినారు. సకల విద్యలకు మూలమైన సరస్వతీదేవి భక్తులకు సర్వజనులకు మంచి విద్యను,జ్ఞానాన్ని ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆలయ నిర్మాణ దాతలు దిశా కమిటీ సభ్యులు గా ం ఏా టి సూర్యనారాయణ అనురాధ దంపతులు తెలియజేశారు.



## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మల్లు సూర్య విక్రమాదిత్య



**మధిర, అక్టోబర్ 20(మనం న్యూస్):** ఆత్కూరు గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ను శుక్రవారం సిఎల్పీ నేత భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో యువత రాణించాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో దారా బాలరాజు, అద్దంకి రవికుమార్, తుమాటి నవీన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజును కలిసిన ముదిరాజులు

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 20(మనం న్యూస్):** ఖమ్మం జిల్లా పాలేరు మండలం కామంచికల్ గ్రామానికి చెందిన ముదిరాజులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మర్యాద పూర్వకంగా కలిశారు. మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ ఆధ్వర్యంలో కామంచికల్ ముదిరాజు సంఘానికి చెందిన సుమారు 100 మంది ఎంపీ రవిచంద్రను ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలుసుకున్నారు. బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ కొండంత ధైర్యాన్నిస్తున్న ఎంపీ వద్దిరాజును మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు సంపూర్ణ మద్దతు ప్రకటించామని ముదిరాజులు చెప్పారు. ఎంపీ రవిచంద్రను కలిసిన వారిలో తోడేటి సైదులు, కాలింగ్ లచ్చయ్య, చిరుకూరి కృష్ణ, కాలింగ్ మోహన్ రావు, చింతకాయల చిన్న వెంకన్న,యాట శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చలో ఢిల్లీ సంతకాలు స్వీకరణ



**మధిర, అక్టోబర్ 20(మనం న్యూస్):** నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అట్టడుగు వర్గాలుగా ఉన్న దళితులు గిరిజనులు మహిళలు ఇతర పేద ప్రజలపై జరుగుతున్న దాడులు హత్యలు, హత్యాచారాలు అరికట్టాలని రాజ్యాంగ హక్కులు కాపాడాలని కోరుతూ శుక్రవారం సంతకాల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తెలాప్రోలు రాధాకృష్ణ మాట్లాడుతూ దేశంలో ఉపాధి హామీ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని బడ్జెట్లో రెండు లక్షల 95000 కోట్లు బడ్జెట్లో పెట్టాలని దనితోపాటు అన్ని మున్సిపాలిటీల్లో కూడా ఉపాధి హామీ చట్టం అమలు చేయాలని 200 వందల రోజులు పని దినాలు కల్పించాలని రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు పలికంటి విలస్సన్,తరా, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ విజయంతోనే భద్రాచలం అభివృద్ధి



**భద్రాచలం, అక్టోబర్ 20( మనం న్యూస్):** భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు విజయాన్ని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్సీ భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ తాతా మధుసూదన్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న వర్కర్స్ యూనియన్ మాజీ ఎస్సీ ప్రెసిడెంట్ కాపుల సూరిబాబు,మాచర్ల రాజు ఈ సందర్భంగా వారిని భద్రాచలం ఎన్నికల ఇంచార్జ్ బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం టౌన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ బూత్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే.... గెలిచేది వనమానే

– ఎం.పి. నామా నాగేశ్వరరావు
– సిఎం సభను విజయవంతం చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 20 (మనంప్రతినిధి):** వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే, గెలిచేది వనమానే అని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, కొత్తగూడెం ఎంఎల్ఎ వనమా వెంకటేశ్వరరావులు పేర్కొన్నారు. శుక్రవారం కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎం.పి నామా నాగేశ్వరరావు , ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుపాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ, కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలని, మూడవ సారి కేసిఆర్ హాట్రిక్ సిఎం కావడం ఖాయమని, తానంటే కేసిఆర్ కి ప్రత్యేక అభిమానమని ఎమ్మెల్యే వనమా అన్నారు. మెజారిటీ పెంచేందుకు అందరూ కృషిచేయాలని, సర్వేలన్ని తనకే అనుకూలంగా ఉన్నాయని వనమా తెలిపారు. సిఎం సభకు కార్యకర్తలను భారీగా తరలించాలి– ఎంపీ నామా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపి నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ, వచ్చే నెల 5వ తేదీనజరిగే సి.ఎం. సభకు భారీగా జనాలను తరలించాలని, వచ్చే ఎన్నికల్లో గెలిచేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే వనమానేనని ఎం.పి నామా నాగేశ్వరరావు అన్నారు. వేపలగడ్డలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో వనమా మాట్లాడారు. కార్యకర్తలంతా సైనికుల్లాగా పనిచేయాలని, ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా కష్టపడి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల్లోకి వెళ్లి కార్యకర్తలుమన బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధిని, సంక్షేమ పథకాలను వివరించాలని ఎమ్మెల్యే వనమా అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని 3వేల కోట్లతో అభివృద్ధి చేశానని, సుజాతనగర్ మండలంలో ప్రతి రోడ్డు, ప్రతి డ్రైను తనఆధ్వర్యంలో వేయించానని ఎమ్మెల్యే వనమా అన్నారు. నాయకులగూడెం నుంచి సుజాతనగర్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశానని అన్నారు. మనం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే వనమా పిలుపునిచ్చారు. వచ్చే నెల 5వ తేదీన జరగబోయే సి.ఎం. కేసిఆర్ సభకు భారీగా జనాలను సమీకరించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని నామా నాగేశ్వరరావు మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలంతా సమర్ధవంతంగా పనిచేయాలని ఎం.పి నామా అన్నారు. ఎన్నికల సమయంలో కార్యకర్తలందరూ అన్నదమ్ముల్లాగా కలిసిమెలిసి పనిచేయాలని, 60 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 10 పది సంవత్సరాల్లో అభివృద్ధి జరిగిందని, ప్రతి ఇంటికి బిఆర్ ఎస్ ప్రభుత్వపథకాలు చేరినాయని అన్నారు. మనం చేసిన అభివృద్ధి ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి చేర్చాలని ప్రజలకు వివరించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేసిఆర్ రైతుల పక్షపాతి అని, రైతుబంధువు పథకాన్ని రూ.16వేలకు పెంచాడని, ఇది నిదర్శనమని అన్నారు. కేవలం రైతులను ఓటు అడిగే హక్కు ఒక్క బిఆర్ఎస్ పార్టీకే ఉందని అన్నారు.



పెంచన్ దారులకు రూ.5016 లకు పెంచుతామని శుభవార్త అందించారన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రతి కుటుంబానికి కేసిఆర్ 5లక్షల భీమా, 15 లక్షల ఆరోగ్య శ్రీ పథకం పెంపు, 400లకే వంటగ్యాసు వంటి అద్భుతమైన పథకాలు మ్యానిఫెస్టోలో ఉన్నాయని, అందుకే వనమా గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, ఎ.ఎం.సి చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటి చైర్మన్ బత్తుల వీరయ్య, ఎంపిటిసిలు బత్తుల మానస, రైతు సమన్వయకమిటి చైర్మన్ నరేందర్ప్రసాద్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తులసీరెడ్డి, ఎంపిటిసి మూడ్ గణేష్, వేములపల్లి సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జేవిఎస్ చౌదరి, జిల్లా నాయకులు కాసుల వెంకట్, సర్పంచులు బానోతు లలిత, కోఆప్షన్ మెంబర్ మీరాబాయి, కృష్ణచైతన్య, గుగులోతు హిరాని, జ్యోతి, ఆంగోతు గంగా,భూక్యా రవి, హతిరాం, ఎంపిటిసి పెద్దమల్ల శోభరాణి, బూరుగు ఇస్తరయ్య, బైరు సాంబయ్య, మెట్టెల సైదుబాబు, శోభన్, మద్దెల పాపారావు, తీట్ల భాస్కర్, వార్డు మెంబర్లు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ర్యాండమైజేషన్ పద్ధతిలో ఈవియంలు కేటాయింపు

– అభ్యర్థుల ఖర్చు 40 లక్షల లోపే
– ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాను ప్రారంభించాలి
– జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల




**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 20 (మనంప్రతినిధి):** ర్యాండమైజేషన్ పద్ధతిలో ఎన్నికల సంఘ నియమావళి ప్రకారం ఈవియంలు నియోజకవర్గాలకు కేటాయించినట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శుక్రవారం ఐడిఓసి మిని సమావేశపు హాలులో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్లైన్ ద్వారా జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు ఈవియంలు కేటాయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు రిజర్వులో ఉండే విధంగా కేటాయించినట్లు చెప్పారు. ఈవియంలు ర్యాండమైజేషన్ ప్రక్రియలో కేటాయించిన విధంగా అట్టి జాబితాను అన్ని రాజకీయపార్టీలకు అందచేసి ముట్టినట్లు రశీదు తీసుకోవాలని ఎన్నికల విభాగంపర్యవేక్షకులకు సూచించారు. ప్రాధమిక చెకింగ్ అనంతరం శనివారం నియోజకవర్గ కేంద్రాలకు పంపనున్నట్లు చెప్పారు. నియోజకవర్గ కేంద్రాల్లో రాజకీయపార్టీ ప్రతినిధుల సమక్షంలో అత్యంత బద్రత మధ్య స్ట్రాంగ్రూములో బద్రపరచనున్నట్లు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల ఖర్చు 40 లక్షల లోపే ఉండాలని ఎన్నికల సంఘం నిబంధన ఉందని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ వేసిన నాటి నుండి ఖర్చులు లెక్కింపబడతాయని చెప్పారు. ఖర్చులు వివరాలను రిజిష్టరులో నమోదులు చేయాలని, ప్రత్యేక వ్యయ పర్యవేక్షకులు తనిఖీ నిర్వహిస్తారని, ఏ రోజు ఖర్చులు అదేరోజు నమోదులు చేయాల్సి ఉంటుందని చెప్పారు. నామినేషన్ వేయడానికి కనీసం ఒక రోజు ముందుగానే ఏదేని బ్యాంకులో ఎన్నికల వ్యయ, ఖర్చులు నిర్వహణకు అభ్యర్థులు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాను ప్రారంభించాల్సి ఉన్నట్లు చెప్పారు. ఎన్నికల ఖర్చులు అట్టి బ్యాంకు ఖాతా నుండి మాత్రమే చెల్లింపులు చేయాల్సి ఉంటుదని చెప్పారు. బ్యాంకు ఖాతాలు ప్రారంభించడానికి, బ్యాంకు లావాదేవీలునిర్వహణకు బ్యాంకుల్లో ప్రత్యేక సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎన్నికల సంఘ నియమ నంబంధనలు అతిక్రమణ జరిగితే చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్పి డాక్టర్ వినీత్ జి, అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సెలవుల్లో వెళ్తున్నారా.. పోలీసులకు సమాచారం ఇవ్వండి!



**భద్రాచలం, అక్టోబర్ 20( మనం న్యూస్):** వివిధ రాష్ట్రాల నుండి బతుకుదెరువు కోసం భద్రాచలం వచ్చి ఇక్కడే స్థిరపడి ఉన్నారు. దసరా సెలవుల్లో ప్రజలు ప్రయాణాలు, ఊళ్లకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాల్సిందిగా భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం రద్దీ పేపర్లు, ఖాళీ సంచులు, పూల మొక్కలు, చెడిపోయిన వస్తువులు కొనుగోలు చేసేవారిపై నిఘా పెట్టాలని తెలిపారు. రాత్రిళ్లు అనుమానంగా సంచరించే వారి పలుకరించి వారి వివరాలు సేకరించి ఏదైనా అనుమానం వస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని అన్నారు . శివారు ప్రాంత కాలనీల్లో తాళం వేసిన ఇళ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వెతికి, రాత్రిళ్లు చోరీలకు పాల్పడతారని వెల్లడించారు. విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చి నమ్మి వెళ్లొద్దన్నారు. బ్యాంకు లాకర్లలో పెట్టుకోవడం ఉత్తమని తెలిపారు. ఇరుగు పొరుగువారిని ఇంటిని కనిపెట్టుకోమని చెప్పాలని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకొని వచ్చేలా ప్రణాళిక వేసుకోవాలని సూచించారు. ఇంట్లో వృద్ధులు, మహిళలు ఉన్నప్పుడు సమాచారం పేరుతో వస్తే నమ్మొద్దని తెలిపారు. కాలనీల వారీగా గస్తీ దళాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. తాళం వేసి ఊరికి వెళ్తే మీ సమీప పోలీసు ఠాణాలో సమాచారం ఇవ్వాలని వివరించారు. అనుమానితుల సమాచారం పోలీసులకు అందిస్తే చోరీల నివారణకు సహకరించినవారవుతారని పేర్కొన్నారు. సమాచారం ఇవ్వాలనుకునే వారు 100 లేదా సమీప పోలీసు ఠాణాలో సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

## ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపు

**– రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి లోకేష్ కుమార్**
**జిల్లా ఎన్నికల అధికారులతో' విసి'**
**– ఎన్నికల విధులకు 7 వేల మంది వరకు సిబ్బంది అవసరం**
**– ఇప్పటికే 6,300 మంది వివరాల డేటా ఎంట్రీ**



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 20 (మనం ప్రతినిధి) :** ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపు, శిక్షణ తరగతులు నిర్వహణ తదితర అంశాలపై శుక్రవారం రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి లోకేష్ కుమార్ జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ సెక్రటరీ లోకేష్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ శాసనసభ ఎన్నికలు– 2023కు సంబంధించి ఎన్నికల ప్రక్రియలో బాగంగా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ,అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ లకు మాస్టర్ ట్రైనర్స్ చే శిక్షణ తరగతులు నిర్వహించాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహణకు అదనంగా సిబ్బందిని అందుబాటులో ఉంచాలనిసూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వహణకు 7 వేల మంది వరకు సిబ్బంది అవసరముందని ఇప్పటికే 6,300 మంది వివరాలను డేటా ఎంట్రీ చేయడం జరిగినట్లు చెప్పారు. మిగిలిన 700 మంది వివరాలు డేటా ఎంట్రీ చేయాల్సి ఉన్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న విజయబాయి



**ఏన్కూరు, అక్టోబర్ 20(మనం న్యూస్):** మండల పరిధిలోని జన్నారం గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు విజయబాయి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విజయభాయిను శాలువాతో సన్మానించారు. అనంతరం జన్నారం, ఎస్టీ కాలనీలో పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర, నాయకులు గిద్దగిరి సత్యనారాయణ, ముక్తి వెంకటేశ్వర్లు, సక్రు నాయక్, దళపతి భువనేశ్వర్ రాజు, పూర్ణకంటి మైసారావు, నల్లమల శివకుమార్, నరేష్ జాదవ్, గూగులోతు శోభన్ నాయక్, యోహాన్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాది నియోజకవర్గంలో ఇన్చార్జిలను ప్రకటించని టిఆర్ఎస్...

...ఆలస్యమైతే అసలుకే మోసం..! ...దసరా తర్వాత పూర్తి క్లారిటీ వచ్చే అవకాశం

**భద్రాచలం ,అక్టోబర్ 20( మనం న్యూస్):** భద్రాచలం నియోజకవర్గం వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ మండలాల వారీగా ఇన్చార్జిలను నియమించకపోవడం వలన, కార్యకర్తల్లో అయోమయం నెలకొంది. భద్రాచలం నియోజకవర్గంగా బిఆర్ఎస్ పార్టీకి బలమైన ఓట్ బ్యాంక్ కలిగి ఉన్నప్పటికీ, ప్రజలను చేరువయ్యేందుకు ఇన్చార్జులు ఎవరనేది తెలియక కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. టిఆర్ఎస్ పార్టీ ఓటు బ్యాంకు కలిగి ఉన్నప్పటికీ, తటస్థ ప్రజలను కలిసి తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ వారిని, పార్టీ కి అనుకూలంగా మలుచుకోవడంలో టిఆర్ఎస్ పార్టీ కొంచెం వెనకబడింది అని చెప్పాల్సిన పరిస్థితి. మండల ఇన్చార్జిలు నియమిస్తే ఆ నాయకులే గ్రామ గ్రామాన తిరిగి బిఎస్ పార్టీ, ప్రభుత్వం ప్రజలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ, మరల బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే తమ ప్రభుత్వం మరల ప్రజల కోసం ఎలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందో చెప్పి వారిని తమ పార్టీ కి అనుకూలంగా మలుచుకునే వెలుసుబాటు కలిగి ఉంటుంది. టిఆర్ఎస్ పార్టీలో ఇటీవల కొత్తగా చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర వెంకటరమణ ,తాళ్లపల్లి రమేష్ గౌడ్, తాండ్ర నరసింహారావు, బొలిశెట్టి రంగారాలకు పార్టీలో ఇప్పటివరకు సముచిత స్థానం కల్పించలేదు. వీరిని కొన్ని ప్రాంతాలకు ఇన్చార్జిగా నియమిస్తే వారికున్న పరిచయాల ద్వారా పార్టీకి లబ్ధి చేరే అవకాశం ఉంది. తాండ్ర రమణారావు ,రమేష్ గౌడ్ లకు డివిజన్ వ్యాప్తంగా ప్రజల్లో మంచి పరిచయాలు కలిగి ఉన్నారు. మీరు కాంగ్రెస్ పార్టీలో కొనసాగే సమయంలో పార్టీ అభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేసి గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించారని ఇప్పటికి భద్రాచలం వ్యాప్తంగా ప్రచారం ఉంది. ఇలాంటి వారికి బాధ్యతలు అప్పగిస్తే బిఆర్ఎస్ పార్టీ అన్యుహంగా తన బలాన్ని పెంచుకునే అవకాశం ఉంది. టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావుకి డివిజన్ వ్యాప్తంగా మంచి పేరు, నిజాయితీగల వ్యక్తిని పేరు ఉంది. తెల్లం వెంకట్రావు ప్రతి మండలాన్ని ప్రతిరోజు పర్యటించి ప్రచారం చేయాలంటే జరిగే పని కాదు. ఎన్నికల ఇన్చార్జిగా నియమించిన ఎమ్మెల్సీ తాత మధు ఇన్చార్జిలు నియమించి ప్రతి మండలంలో పార్టీ ముఖ్య నాయకులకు సలహాలు సూచనలు ఇచ్చి సమన్వయం చేసుకుంటే ప్రచారం సాగిస్తే తెరాస విజయం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# పాలస్తిన పై ఇజ్రాయిల్ దాడి అమానుషం

.. ఇజ్రాయిల్ దాడిని వెంటనే ఉపసంహరించుకోవాలి .. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

**ఆళ్లపల్లి, అక్టోబర్ 20 (మనం న్యూస్):** మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు భట్ట సురేష్ మాట్లాడుతూ పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ మరణ హోమం సృష్టిస్తూ, కిరాతకంగా, అమానుషంగా, ప్రవర్తిస్తుందని ఈ చర్యని ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండించాలేని వారు అన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీనా పై యుద్ధానికి కాలు దువ్వుతూ హాస్పటల్, విద్యాలయాలపై, బాంబులు వేసి వేల మందిని బలి తీసుకున్నారని, పాలస్తీన ప్రజలు నిరంకుషత్వానికి యుద్ధానికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్నారని ప్రపంచ దేశాలు అక్కడి ప్రజలకు సంఘీభావం ప్రకటించాలని అన్నారు. మన కేంద్ర ప్రభుత్వం కూడా ఐక్యరాజ్యసమితిపై ఇజ్రాయిల్ యుద్ధాన్ని విరమించేలా ఒత్తిడి తీసుకునివచ్చి, ప్రపంచ శాంతిని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బత్తిని సత్యం, మండల నాయకులు ఉప్పయ్య, బుచ్చన్న, పూణెం నరసన్న, పూనెం మంగ, కుంజ ఎర్రయ్య, కుంజ అశోక్, పాల్గొన్నారు.



# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం

**బూర్గంపహాడ్, అక్టోబర్ 20 (మనం న్యూస్):** బహుజన్ సమాజ్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి, వరికి మద్దతు ధర 3000 రూపాయలు ఇస్తామని నియోజకవర్గ అధ్య క్షుడు వజ్జా శ్యామ్ పేర్కొన్నారు. బహుజన సమాజ్ పార్టీ నాయకులు బూర్గంపహాడ్ మండలంలో విస్తృతంగా పర్యటించి పలువురు గ్రామ పెద్దలను, నాయకులను, ఆర్ఎస్పి అభిమానులను కలిసి మద్దతు కోరారు. బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు వజ్జా శామ్, కే.వి.రమణ ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు సమావేశమై రానున్న ఎన్నికల్లో ప్రజల్లోకి బహుజన్ సమాజ్ పార్టీ మేనిఫెస్టోను తీసుకెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. అన్ని వర్గాల ప్రజలు యువకులు, మహిళలు, రైతులు రైతు కూలీలు, విద్యార్థుల సంక్షేమార్ధం ప్రవేశపెట్టబడిన మానిఫెస్టో అద్భుతంగా ఉన్నదని తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ , కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మానిఫెస్టోలు సంతలో వేలం పాటలు పాడినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. బహుజన సమాజ్ పార్టీ మానిఫెస్టో లోని కొన్ని ముఖ్య అంశాలు కుటుంబంలోని వృద్ధ దంపతులకు ఐదువేల రూపాయలు పెన్షన్ సౌకర్యం , మండలానికి వందమంది అర్హత కలిగిన విద్యార్థులను ఉచితంగా విదేశీ విద్య అందించడం, రైతులకు రెండు లక్షలు వడ్డీ లేని రుణాలు, మహిళా రైతులకు ఆభరణాలపై తీసుకున్న రుణాలు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడం, వరికి మద్దతు ధర 3000 రూపాయలు అమలు, మండలానికి ఒక సైనిక పాఠశాల, మండలానికి అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల ఏర్పాటు, మండలానికి ఒక కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటు, కోడింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ)లను నాలుగవ భాషగా ప్రాథమిక విద్య దశలో అమలు చేయడం లాంటి కొన్ని ముఖ్యమైన హామీలను తెలియపరిచారు. ఈ పర్యటనలో భాగంగా ప్రముఖ పత్రిక విలేఖరి సెనగ మల్లేష్ గని మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించడం జరిగింది. వారి ఆరోగ్య యోగక్షేమాల గురించి తెలుసుకోని వారికి ధైర్యం చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి నల్లగట్ల రఘు, జిల్లా ఉపాధ్యక్షుడు కే వి రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్, నియోజకవర్గం అధ్యక్షుడు వజ్జా శ్యామ్, నియోజకవర్గ ఇంచార్జ్ బూర్గుల కరుణాకర్, మండల అధ్యక్షుడు పాయం సింగరాజు, జబ్బా కృష్ణ, పీక మల్లేష్, కుమార్, ఇసంపల్లి శివకుమార్, మోహన్, ఎస్.కె సలీం, ఎస్.కె రఫీ, గాడిద ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# హత్య కేసులో మహిళకు జీవిత ఖైదు



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 20 (మనం ప్రతినిధి):** హత్య కేసులో మహిళకు జీవిత ఖైదు విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. సుజాతనగర్ మండలం సింగభూపాలెంకు చెందిన కాకటి జగ్జీవన్ రావు తన బాబాయ్ పెద్ద కుమారుడైన కాకటి శ్రీను కు సుజాతనగర్ కు చెందిన కత్తి వెంకటేశ్వర్లు పెద్ద కుమార్తె అయిన కత్తి సరస్వతి తో పెద్దల సమక్షంలో ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని ఇద్దరి మధ్య గొడవలు జరిగి, పెద్దమనుషుల పంచాయతీ లు పెట్టడం జరిగింది.తదుపరి కొత్తగూడెంలో వేరే కాపురం పెట్టారని క్రిస్టమస్ సందర్భంగా 2019 డిసెంబర్ 24న సింగభూపాలెం వచ్చారని అదే రోజు రాత్రి సులాయి వంట(నల్ల )చేసిందని రాత్రి పదిన్నరకు తన భర్త అయినా కాకటి శ్రీనుకు మాత్రమే సులాయ(నల్ల)వంట వండిపెట్టినదని సరస్వతి తినలేదని అర్థరాత్రి వాంతులు విరోచనాలు అవి బాధపడటం వలన ప్రభుత్వ హాస్పిటల్లో చేర్పించినారని అనంతరం డాక్టర్ రమేష్ బాబు ప్రైవేటు వైద్యశాలకు, తదుపరి గాయత్రి వైద్యశాల డాక్టర్ నాగరాజుల వద్ద వద్ద మూడు రోజులు ఉంచామని, ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ తీసుకెళ్లామని, తదుపరి హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కు తీసుకెళ్లామని, 19 జనవరి 20న మధ్యాహ్నం మృతి చెందాడని గాంధీ హాస్పిటల్ హైదరాబాదులో ఉండడం వల్ల దరఖాస్తు ఇవ్వడం తో సుజాతనగర్ పోలీస్టేషన్లో అప్పటి ఏఎస్ఐ వెంకటేశ్వరరావుకు 2020 జనవరి 20 న ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు. దర్యాప్తులో భాగంగా సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ బి అశోక్ లు దర్యాప్తులో కాకటి శీను భార్య సరస్వతి వల్లనే హత్యగావింప బడినాడని కోర్టులో దర్యాప్తు అనంతరం ఇన్స్పెక్టర్ బి. అశోక్ ఛార్జ్ షీట్ దాఖలు చేశారు.కోర్టు లో 11 మంది సాక్షులను విచారించారు. కాకటి సరస్వతి పై హత్యా నేరం రుజువుకావడంతో జీవిత ఖైదు మరియు 2000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసీక్యుషన్ పోసాని రాధాకృష్ణమూర్తి నిర్వహించారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్ (హెడ్ కానిస్టేబుల్ )బి. లచ్చు ,కోర్టు లైజాన్ ఆఫీసర్ వీరబాబులు సహకరించారు.

# వార్డుల్లో సమస్యలు విలయతాండవం

**– కొత్తగూడెం ప్రజలకు తీరని కష్టాలు**

**– అవకాశం ఇస్తే పోరాడుతా**

**– బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్**



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 20 (మనం ప్రతినిధి):** కొత్తగూడెం మున్సిపల్ వార్డుల్లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని, అవకాశం ఇస్తే పరిష్కారానికి కృషి చేస్తానని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ స్పష్టం చేశారు.'మన కొత్తగూడెం..మన కామేష్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 1వ వార్డు,2వ వార్డు,3వ వార్డుల్లో కొనసాగింది.అనంతరం పర్యటనలో తిష్టవేసి ఉన్న సమస్యలను ప్రజలనుంచి తెలుసుకొని నమోదు చేసుకున్నారు.కొత్తగూడెం మున్సిపాలిటీ ఫస్ట్ గ్రేడ్ గా అప్డేట్ అయినప్పటికీ సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా పేరుకుపోయాయని విమర్శించారు. ప్రజల సమస్యలు గాలికి వదిలేసి మున్సిపల్ సిబ్బంది కేవలం కౌన్సిలర్లకు మాత్రమే పనిచేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా సంక్షేమ పథకాల్లో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పది సంవత్సరాలు అవుతున్న అమలుకు నోచుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.దారిద్రరేఖ దిగువన ఉన్న నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు పొందే అదృష్టం లేకపోవడం దారుణమన్నారు.కేవలం కొన్ని వర్గాలకే రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అందజేస్తూ..నిజమైన లబ్ధిదారులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ దౌర్జన్యం.. ఈ దోపిడీ ఎంత కాలం కొనసాగుతుందో అర్థంకాని పరిస్థితుల్లో ప్రజలు మార్పు దిశగా ఎదురుచూస్తున్నారని గుర్తుచేశారు.ప్రజలు'కొత్తగూడెం' బిడ్డగా గుర్తించి ఆశీర్వదిస్తే ఎమ్మెల్యేగా గెలుపొందుతానని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, సాయి, శరత్, వినయ్, సోను, కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి ఆలయంలో పార్థివ శివలింగ తయారి

-- ప్రారంభించి స్వయంగా తయారు చేసిన ఎస్ఐ
-- భక్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

**కారేపల్లి, అక్టోబర్ 20 (మనం న్యూస్) :** మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో కొలువైన పెద్దమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం పార్థీవ శివలింగ తయారి కార్యక్రమం ప్రారంభమైంది. ఆలయ ధర్మకర్త మండేపూడి రాణి శ్రీనివాసరావు దంపతుల ఆధ్వర్యంలో కారేపల్లి ఎస్ఐ పుష్పాల రామారావు పెద్దమ్మ తల్లి, వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శివలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష కోటి పార్థివ శివలింగ తయారి కార్యక్రమాన్ని ఎస్సై ప్రారంభించి స్వయంగా శివలింగాన్ని తయారు చేశారు. ఇంత మంచి కార్యక్రమంలో తనకు అవకాశం కల్పించినందుకు ఎస్సై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మండేపూడి శ్రీనివాసరావు రాణి దంపతులు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆలయంలో ఒకటవ తేదీ వరకు లక్ష కోటి పార్థివ శివలింగ తయారీ కార్యక్రమం ఉంటుందన్నారు. ఆలయం తరఫున లక్ష శివలింగాలను తయారు చేసేందుకు సంకల్పం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఆలయంలో తయారుచేసిన పార్థీ శివలింగాలను కాశీలోని గంగా నది తీరాన అభిషేకం నిర్వహించి అనంతరం నిమజ్జనం చేయడం జరుగుతుందన్నారు. శివలింగాలను స్వయంగా తయారు చేసే అవకాశం లభించడం చాలా అరుదుగా ఉంటుందని కారేపల్లిలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో భక్తులకు ఈ అవకాశం కలిగిందని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్థివ శివ లింగాల



తయారీకి అవకాశం కల్పించిన పాల్వంచ గ్రామంలోని ఆత్మలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ మచ్చ శ్రీనివాసరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఓరుగంటి రాజు, చిరునోముల రామారావు, చిన్ని శ్రీనివాసరావు, చిరునోముల మధుబాబు, ఆమంచి బిక్షపతి, ఓరుగంటి రంగనాథ్, మైలవరపు సాయి భరత్, రాంబాబు, హథిరాం, కంచి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వామపక్షాలతో కలిసి పోటీకి సై

– పథకాల అమలులో పెరిగిన అధికార పార్టీ నేతల జోక్యం

**కారేపల్లి రూరల్, అక్టోబర్ 20 (మనం న్యూస్) :** సీపీఐ(ఎం) బలంగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కనీసం రెండు చోట్ల సీపీఎం పోటీకి సన్నద్ధమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. గురువారం కారేపల్లి మండలం ఎర్రబోడులో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోపొత్తు ఇంకా తేలలేదని, ఉమ్మడి ఖమ్మంలో సీటు కేటాయించకుండా పొత్తు కష్టమేనన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీపీఐ(ఎం) భద్రాచలం, పాలేరు, సీపీఐ కొత్తగూడెం, వైరా కోరినట్లు తెలిపారు. భద్రాచలంలో అభ్యర్థిని ప్రకటించారని కోరని వైరాను ఇస్తామంటూ ప్రకటనలు ఇస్తున్నారని తెలిపారు. సీపీఐ(ఎం) ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నల్గండలో పోటీకి సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో డబ్బు ప్రభావం ఉన్నా ప్రజా పోరాటాలు,దీర్ఘకాలిక ప్రయోజనాల వైపు ఓటర్లు మొగ్గు చూపుతారన్నారు. ప్రజల వెన్నంటే ఉండే వారి సమస్యలపై స్పందిస్తున్న వామపక్షాలకు ఎన్నటికి ఆదరణ ఉంటుందన్నారు. సీపీఐ(ఎం) బీజేపీని నిరోధించేయత్నంలోనే పొత్తులకు మొగ్గుచూపుతుందని, బీజేపీ వైపు చూసే ఏపార్టీతోనైనా దూరంగానే ఉంటామన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం మాట్లాడుతూ బీఆర్ఎస్ ఐదేళ్లనాడు ఇచ్చిన హామీలు మధ్యలోనే నిలిచిపోయి లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారన్నారు. రుణమాఫీ సగంకూడా పూర్తికాలేదని, రైతులు బ్యాంకుల చుట్టు తిరుగుతూ బ్యాంకర్ల ఈసడిరపులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం పథకాలలో అధికారపార్టీ నాయకులు జోక్యం విపరీతంగా పెరిగి అర్హులకు అన్యాయం జరుగుతుందన్నారు. లబ్ధిదారులను ప్రకటించిన దళితబంధు,



గృహలక్ష్మి లో అవకతవకలు జరిగాయాని వాటిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పోడుపై స్పష్టమైన వైఖరితో పోరాడిన సీపీఐ(ఎం)కు వైరా నియోజవర్గం ఆదరణ పెరిగిందన్నారు. పొత్తు తేలకుంటే వైరాలో పోటీకి పార్టీ సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈసమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, పండగ కొండయ్య, కరపటి సీతారాములు, కుర్సం శ్రీను, బోజెడ్ల గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి పోస్టల్ సేవలు

**కారేపల్లి రూరల్, అక్టోబర్ 20 (మనం న్యూస్) :** పోస్టల్ సేవలు గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో కారేపల్లి మండలం సీతారాంపురం గ్రామ పోస్ట్ ఆఫీస్ లో శుక్రవారం డిసిడిపి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీతారాంపురం బిపిఎం ఎండి. ఖాజా మొహి నుద్దీన్ ఆధ్వర్యంలో ఐపీఓ సూర్యదేవ్ అధ్యక్షుతన ఈ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపాలా సేవలను అందుబాటులో ఉంచి పోస్ట్ ఆఫీస్ లోనే వివిధ రకాల ఖాతా ఓపెనింగ్, మొబైల్ నెంబర్ లింకు, ఆసరా పింఛన్లు, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటివి పొందవచ్చు అన్నారు. నేటి సాంకేతిక కాలంలో సైతం పోస్ట్ ఆఫీస్ ఆదరణ ఏ మాత్రం తగ్గకపోగా గ్రామీణ స్థాయిలో సైతం పోస్ట్ ఆఫీస్ సేవలు



విస్తరించే దిశగా చర్యలు చేపట్టడం ప్రజలందరూ సంతోషించాల్సిన విషయం అన్నారు. అలాగే 399 తో పది లక్షల ప్రమాద బీమా సౌకర్యం, ఆర్థిక రికవరీ డిపాజిట్ సేవింగ్ బ్యాంకు, సుకన్య సమృద్ధి పథకం, వంటివి పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఓ నరసింహారావు, గ్రామస్తులు సుడిగాలి బిక్షమయ్య పోలూరి రామారావు అంజిరెడ్డి సుడిగాలి శరత్ బాబు టి రాంబాబు, సుడిగాలి మన్మధరావు తో పాటు మండల పరిధిలోనే 20 బ్రాంచి కార్యాలయాల సిబ్బంది సీతారాంపురం గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిండిప్రోలు లో ఘనంగా శరన్నవ రాత్రి వేడుకలు

## సరస్వతి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 20 (మనం న్యూస్):** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో కోడళ్ళ బజారు లో దేవి శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా 6 వ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ సరస్వతి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం ఉత్సవాలను పురస్కరించు కోని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలచే సామూహిక కుంకుమ పూజలు, సహస్ర నామార్చనలు జరిపారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత తిరుమలాయపాలెం సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు నిర్వాణ కమిటీ సభ్యులు పిట్టల పాపారావు చెక్కల రామ్మూర్తి పులిగుజ్జు శ్రీను పులు గుజ్జు నాగేష్ చింతల వీరబాబు పులిగుజ్జు రాజు మల్లె బోయిన రవి గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**ఏన్కూరు, అక్టోబర్ 20(మనం న్యూస్):** బతుకమ్మ వేడుకలు శుక్రవారం స్థానిక గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో ఐకెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఓటర్లను చైతన్యం చేయడానికి సి-విజిల్, కొత్తగా ఓటర్ల నమోదుపై బతుకమ్మలతో అవగాహన కల్పించారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ చుట్టూ తిరుగుతూ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి రీజనల్ మేనేజర్ రవీందర్ నాయక్, ఐకెపి ఏపిఎం హరి నారాయణ, తహసిల్దార్ సిహెచ్.శేషగిరిరావు, ఎంపీడీవో తుమ్మలపల్లి కృష్ణ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ రేఖబాయి, వెలుగు సీసీలు వెంకట్, చారి, సుమ, మణి, అమరనేని సుశీల, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహానికి నివాళ్లు అర్పించిన సీపీఐ(ఎం) నేతలు

**కారేపల్లి రూరల్, అక్టోబర్ 20 (మనం న్యూస్) :** కారేపల్లి మండలం ఎర్రబోడులో అదివాసిగిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు సోదరుడు వజ్జా చిన్న అనంతరాముల మృతదేహాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరారవు సందర్శించి




సీపీఐ(ఎం) పతాకాన్ని ఉంచి నివాళ్లు అర్పించారు. కొంత కాలంగా కిడ్ని సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న వజ్జా చిన్న అనంతరాములు పరిస్థితి విషమించి గురువారం మృతి చెందిన విషయం విధితమే. మృతి వార్త తెలుసుకున్న సీపీఐ(ఎం) నాయకులు ఎర్రబోడులో మృతదేహానికి నివాళ్లు అర్పించారు. ఈసందర్బంగా నున్నా నాగేశ్వరారవు మాట్లాడుతూ వజ్జా చిన్నా అనంతరాములు కుటుంబం సీపీఐ(ఎం) కు ఎర్రబోడు, మాణిక్యారం ప్రాంతంలో వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. చిన్న కుమారుడు వజ్జా నరేష్ సీపీఐ(ఎం) నుంచి ఉప సర్పంచ్ గా ఉన్నారని తెలిపారు. చిన్న అనంతరాములు మృతి కుటుంబానికే కాకండా పార్టీకి తీరని లోటన్నారు. నివాళ్లు అర్పించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, పండగ కొండయ్య, కరపటి సీతారాములు, కుర్సం శ్రీను, బోజెడ్ల గోవిందరావు, సర్పంచ్ కుర్సం సత్యనారాయణ, సొసైటీ మాజీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు అడపా పుల్లారావు, కడియాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు తీసుకెళ్లాలి

## టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య

**నేలకొండపల్లి, అక్టోబర్ 20 (మనం న్యూస్):** నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల గ్రామ శాఖ అధ్యక్షులు మరికంటి కన్నయ్య అధ్యక్షతన సమావేశం నిర్మించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగామండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందాళ ఉపేందర్ రెడ్డి గెలుపు కు ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుల వలె కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. అనంతరం సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ను వివరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సొసైటీ చైర్మన్ కోటి సైదిరెడ్డి,బోదులబండ సర్పంచ్ అనగాని అనిత, సెక్రెటరీ పొట్టపింజర సత్యం, మాజీ సర్పంచ్ అనంతు దాస్, బోదులబండ సొసైటీ చైర్మన్ అనంతు కాశయ్య, పొట్టపెంజర నాగులు, మాజీ ఎంపిటిసి అనగాని నరసింహారావు, యూత్ నాయకుడు పొట్టపెంజర రాజేష్, గ్రామంలో గ్రామ శాఖ గ్రామస్తులు పాల్గొన్నారు.



# కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ అట్రాసిటీ కేసు పెట్టాలి

## ...యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 20 (మనం న్యూస్):** ఖమ్మం జిల్లా తిరుమలపాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన గుజ్జ రామకృష్ణను అదే గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు కొందరు కులం పేరుతో దూషించడం పట్ల యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ తీవ్రంగా ఆక్షేపించింది. శుక్రవారంనాడు వారు రామకృష్ణకు అండగా తిరుమలాయం పోలీస్ స్టేషన్ కి చేరుకొని నిజా నిజాలు తెలుసుకొని త్వరగా ఎంక్వయిరీ చేసి దోషులపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. ఈ సందర్భంగాయూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు చిలకబత్తిని కనకయ్య మాట్లాడుతూ జిల్లాలో మాలల జోలికి వస్తే ఊర్కేనిది లేదన్నారు. యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కందుల ఉపేందర్, ఈ విషయంపై స్థానిక తిరుమలాయపాలెం ఎస్ఐ వారాల శ్రీనివాస్ తో మాట్లాడి తగు చర్య తీసుకోవాలని కోరారు. జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు, జిల్లా నాయకులు జమ్మి వీరబాబు,తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారు

## – శివాలయం భక్త మండల్ ఆధ్వర్యంలో అన్నదానం

**కారేపల్లి, అక్టోబర్ 20 (మనం న్యూస్) :** దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో రైల్వే స్టేషన్ రోడ్ లోని శివాలయంలో స్థానిక శివాలయ భక్తమండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపం వద్ద సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా నల్లపాటి శ్రీనివాసరావు, యర్రా నరసింహారావు దంపతులు పీటల మీద కూర్చొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి గుండు రామచంద్ర మూర్తి ఆధ్వర్యంలో సుమారు 30 మంది చిన్నారులకు సరస్వతీ పూజ నిర్వహించారు. అనంతరం భక్తమండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శివాలయ భక్తమండలి సభ్యులు, భవాని మాతలు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధినీ చూసి ఆశీర్వదించండి

## ... ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య
## ... అభివృద్ధిని కొనసాగింపుగా బిఆర్ఎస్ మేనిఫెస్టో

**సత్తుపల్లి, అక్టోబర్ 19(మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణం పరిధిలో మసీదు రోడ్డు 4, 5,16,17,15,03,14,12,,13, వార్డ్ లో ప్రచారం నిర్వహించి టిఆర్ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి సత్తుపల్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఆశీర్వదించాలని కోరుతూ సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సత్తుపల్లి అభివృద్ధిలో దశ దిశ మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ దేనని, పట్టణంలో అనేక సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలతో పాటు మౌలిక వసతులు ఏర్పాటులో సత్తుపల్లి తెలంగాణ రాష్ట్రంలో ముందంజలో ఉందని ఈ అభివృద్ధిని కొనసాగింపుగా బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. పట్టణంలో చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు మీ కళ్ళముందే కనబడుతున్నాయని, అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ కు ఓటేయాలని ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన దళిత బంధుపై కొద్దరు నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అలాంటి వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి పూడి మహేష్ , సొసైటీ చైర్మన్ చల్లగుళ్ళ కృష్ణయ్య, వార్డు కౌన్సిలర్లు, మట్టా ప్రసాద్ , బదరవాడ రమాదేవి, మేకల భవాని, వీరప నేని బాబి రాధిక, అద్దంకి అనిల్, గుండ్ర రఘు, కంటి అప్పారావు నాగలక్ష్మి, మారుతి బాబురావు, పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## దళిత విలేకరిపై మాటల దాడులను ఖండిస్తున్నాం
### ... వెంటనే దోషులపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
### ..ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానేటర్ కమిటీ సభ్యులు గుంతెటి వీరభద్రం



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 20 (మనం న్యూస్):** తిరుమలయపాలెం మండలంలోని బచ్చోడు గ్రామానికి చెందిన గుజ్జ రామకృష్ణ,ను అదే గ్రామానికి చెందిన నలుగురు ముదిరాజ్ కులస్తులు కులం పేరుతో దూషించడమే కాకుండా దాడికి ప్రయత్నించడంపై ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానేటర్ కమిటీ సభ్యులు గుంతేటి వీరభద్రం తీవ్రంగా ఖండించారు. శుక్రవారం వారు తిరుమలాయపాలెం చేరుకొని జరిగిన విషయంపై రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎస్ఐతో మాట్లాడి ఎంక్వయిరీ ముమ్మరం చేయాలని కోరారు. మాలలను తిట్టినా, వారిపై దాడులు చేసినా సహించేది లేదని అలాంటి వారిపై వెంటనే ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామ ప్రభాకర్ మాల మహానాడు ఉపాధ్యక్షులు, దాసరి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరులో కందాళను గెలిపించాలి
### బిఆర్ఎస్ కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా



**కూసుమంచి, అక్టోబర్ 20 (మనం న్యూస్) :** పాలేరు ప్రజలకు ఎపు ్పడు కోర ుకుంటే అప్పుడు సహాయ సహకాం ాలు అందిస్తున్న మంచి వ్యక్తి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అని కూసుమంచి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా జరుగుతున్న ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఇన్ని రోజులు పాలేరులో కొందరు ఎమ్మెల్యేలు వచ్చారే కానీ ఏ పేదోడికి సహాయం చేయలేదని విమర్శించారు. ఒక్క కందాళ మాత్రమే ప్రతి పేదవాడికి సాయం అందిస్తున్నారని తెలిపారు. మన పాలేరు నియోజకవర్గ ప్రజల ఓట్లతో గెలిచి , మన ఓట్లతో వ్యాపారాలు చేసుకున్నారు తప్ప మళ్లీ తిరిగి పాలేరు ప్రజల వైపు చూడలేదని విమర్శించారు. పాలేరు ప్రజల ఓట్లతో గెలిచిన మంచి మనసున్న మహారాజు కందాలు ఉపేందర్రెడ్డి అని అన్నారు , మానవత్వం గల మంచి మనసున్న ఎమ్మెల్యే ఎవరైనా ఉన్నారంటే అదొక కందాళ ఉపేందర్ రెడ్డి కే సాధ్యం అని కొనియాడారు. అందుకే కందాళను గెలిపించుకుందా మని పిలుపునిచ్చారు.

## ఓటు ప్రాముఖ్యతపై అవగాహన



**కారేపల్లి, అక్టోబర్ 20 (మనం న్యూస్) :** రాబోయే ఎన్ని కలలో ఓటు ప్రాము ఖ్యతను వివరించే ందుకు శుక్రవారం కారేపల్లి మండల అభివృద్ధి కార్యాలయంలో వినూత్నమైన రీతిలో అవగాహన కల్పించారు. సింగరేణి మండల నోడల్ అధికారి ఎం చంద్రశేఖర్ ఆదేశాల మేరకు కార్యదర్శి భూక్యా తిలక్ కిషోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మహిళలందరూ బతుకమ్మ ఆడారు. అనంతరం వివిధ రకాల ముగ్గులు రంగవల్లుల తో సి విజిల్ యాప్ లను చిత్రీకరించి ఓటు పై అవగాహన కల్పించే విధంగా ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా తిలక్ కిషోర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలను మార్చాలన్న తమను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే ప్రభుత్వాలను ఎన్నుకునే అవకాశం ఒక ఓటుతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, ఐకెపి, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి రాధమ్మ కి ఎంపి నామ పరామర్శ



**ఏన్కూరు, అక్టోబర్ 20(మనం న్యూస్):** బిఆర్ఎస్ లోక్ సభా పక్షనేత ఖమ్మం ఎంపి నామ నాగేశ్వరరావు శుక్రవారం వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, వైరా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ గార్లతో కలిసి ఏన్కూర్ సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు సతీమణి గార్లొడ్డు ఎంపీటీసీ శెట్టిపల్లి రాధమ్మ ను పరామర్శించారు. అనారోగ్యంతో ఇటీవల ఒక ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొంది ఇంటి వద్ద ఉన్న రాధమ్మ ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు. నామ వెంట రైతు బందు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర రావు, బి.ఆర్.ఎస మండల పార్టీ అధ్యక్షులు సురేష్, ఏన్కూరు బిఆర్ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షులు సైదులు, వైరా మార్కెట్ కమిటి చైర్మన్ పసుపులేటి మోహన్ రావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు,దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, మోరాంపూడి ప్రసాద్ రావు, కాపా మురళి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లాలు నాయక్, గార్ల ఒడ్డు ఉప సర్పంచ్ పఠాన్ మజీద్ ఖాన్, మాజీ ఎంపీటీసీ ఎస్ వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు బాజి, వినోద్ నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, కాళేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## షిరిడీ సాయి మందిరంలో ఎస్ఐ దంపతుల పూజలు



**వైరా టౌన్, అక్టోబర్ 20(మనం న్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డ్ లో ఉన్న షిరిడి సాయిబాబా మందిరంలో శుక్రవారం ఆలయ కమిటీ నిర్వాహకులు వైరా ఎస్ఐ మేడా ప్రసాద్ ప్రియ దంపతులను దంపతులను శాలువా కప్పి ఘనంగా నిర్వహించారు. తొలుత దసరా నవరాత్రులలో భాగంగా ఆలయానికి వచ్చిన ఎస్ఐ మేడే ప్రసాద్ ప్రీయ దంపతులు వారి కుమార్తెలు దృతి, దక్ష లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొడపాటి నాగేశ్వరరావు, మాదినేని దుర్గా ప్రసాద్, మిద్దె సుబ్బారావు, నల్లమోతు వెంకటయ్య, తల్లపురెడ్డి గోపాల క్రిష్ణా రెడ్డి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడు రజాక్ కు ఎంపీ వద్దిరాజు పరామర్శ



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 20 (మనం ప్రతినిధి):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం కొత్తగూడెం 14వ డివిజన్ కౌన్సిలర్ అఫ్జల్ ఉన్నీసా నివాసానికి వెళ్లి కంటి ఆపరేషన్ చేయించుకున్న ఆమె భర్త, బీఆర్ఎస్ ప్రముఖ నాయకుడు రజాక్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట బీఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తలు సర్దార్ పుటం పురుషోత్తం రావు, విష్ణుమూర్తి, మునిసిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, కౌన్సిలర్లు ధర్మరాజు, పరమేష్ యాదవ్, బీఆర్ఎస్ ప్రముఖ నాయకులు భీమా శ్రీధర్, యూసుఫ్, రావి రాంబాబు, జానీ, యాకుబ్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాపట్ల మురళి తదితరులు ఉన్నారు.

## దుమ్ముగూడెం మండల బిఆర్ఎస్‌కి బిగ్ షాక్....

### సర్పంచ్, ఎంపీటీసీ వార్డ్ నెంబర్లు మూకుమ్మడిగా రాజీనామా

**భద్రాచలం ,అక్టోబర్ 20( మనం న్యూస్):** దుమ్ముగూడెం మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు మెంబర్లు భద్రాచలం లోని ఎమ్మెల్యే నివాసానికి వచ్చి పొదెం వీరయ్య సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరికల్లో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని చిన్న నల్లబెల్లి గ్రామానికి చెందిన 20 మంది యువకులు, యూత్ కాంగ్రెస్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ లంక శివ ఆధ్వర్యంలో శాసనసభ్యులు వీరయ్య సమక్షంలో పార్టీ కండువా ఒప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల రైతు బంధు సమితి అధ్యక్షులు బత్తుల శోభన్ 40 కుటుంబాలకు చెందిన ఎమ్మెల్యే వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## సింగరేణి కొత్తగూడెం ఏరియా లో ఫ్యామిలి డే

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 20 (మనం ప్రతినిధి):** సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ లోని ప్రగతి వనంలో ఫ్యామిలి డే మరియు బతుకమ్మ ఆటపాట సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా పరిసర ప్రాంతాలలో ఉంటున్న ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఈ బతుకమ్మ ఆట పాటలలో పాల్గొనారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధి గా జి. వేంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్ (ప్లానింగ్ ప్రాజెక్ట్స్) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫ్యామిలీ డే మరియు బతుకమ్మ ఆటపాట వేడుకలకు అత్యధిక సంఖ్యలో హాజరైన సింగరేణి కార్మికులకు అధికారులకు మరియు సింగరేణి కార్మిక సంఘ నాయకులకు మహిళలకు ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. శ్రీధర్ ఆదేశాల మేరకు ఈ ఫ్యామిలీ డే మరియు బతుకమ్మ ఆటపాట వేడుకలు నిర్వహించడం జరిగిందని, ఈ వేడుకలలో ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో హాజరై ఆహ్లాదంగా గడపాలని ఉద్దేశంతో ఈ వేడుకలను ఏర్పాటు చేశారని అన్నారు. బతుకమ్మ ఆట పాట కార్యక్రమం సందర్భంగా బతుకమ్మ ఆట పాట, డాన్స్, మిమిక్రీ మరియు వివిధ సంస్కృత కార్యక్రమలతో వచ్చిన వారిని అలరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో బతుకమ్మలను తీసుకొచ్చిన వారికి పోటీలను నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు .అలాగే కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలోని మహిళా ఉద్యోగులకు మరియు సింగరేణి సేవ సమితి సభ్యులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు, జి.సునీత వెంకటేశ్వర రెడ్డి, జి.మధురవాణి శాలెం రాజు, కొత్తగూడెం ఏరియా ఎస్ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏజీఎం(సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏజీఎం (ఈ అండ్ ఎం) వి.దుర్గాప్రసాద్, పివికె.5ఇంక్లైన్ మైన్ ఏజెంట్ బి.రవీందర్, ప్రాజెక్టు ఆఫీసర్ జికెఓసి శ్రీ రమేష్, ఏరియా సర్వే ఆఫీసర్ ఎస్. సదానందం, పర్సనల్ మేనేజర్ బి శివకేశవరావు, డీ.జీ.ఎం.పివికె.5ఇంక్లైన్ మైన్ పాలడుగు శ్రీనివాస్, ఏరియా క్వాలిటీ మేనేజర్ మదన్మోహన్, ఏరియా ఎన్విరాన్మెంట్ మేనేజర్ టి.సత్యనారాయణ, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ డి.రమణ రెడ్డి, రెస్క్యూ మేనేజర్ బి.అనంతరామయ్య, డివై.పి.ఎం జీకేఓసి ఎం. శ్రావణ్ కుమార్, జికెఓసిమ మేనేజర్ మురళి, సీనియర్ పిఓలు ఎం.మురళి, అజయ్, జి.సంఘమిత్ర, ఎస్టేట్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్.సాగర్, కొత్తగూడెం ఏరియాలోని అధికారులు ఉద్యోగులు, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, కాంటాక్ట్ కార్మికులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## ఓటమి భయంతోనే పొంగులేటి పై అసత్యపు ప్రచారాలు

### – గిరిజనులు మధ్య చిచ్చు పెట్టవద్దు

### – విలేకరుల సమావేశంలో గిరిజనసంఘం నాయకుల హెచ్చరిక

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 20(మనం న్యూస్):** ఓటమి భయంతోనే పొంగులేటి శ్రీనివాస రెడ్డి పై అధికార పార్టీ నాయకులు అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని పీఎస్ఆర్ జిల్లా యూత్ అధ్యక్షుడు చంద్రునాయక్, అజ్మీరా అశోక్ నాయక్ అన్నారు. ఖమ్మం రూరల్ మండలం సాయిగణేష్ నగర్ లోని పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజక వర్గ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీకి వేసిన ఓట్లతో గెలిచి అధికార పార్టీలోకి వెళ్లి ఈ రోజు గిరిజనుల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారన్నారు. గిరిజనులకు న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రిజర్వేషన్లు ఇచ్చి సముచితం గౌరవం ఇచ్చిందని పేర్కొన్నారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాలో 7 సీట్లు రిజర్వేషన్ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. పొంగులేటి గిరిజనులను కించి పరిచినట్టుగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, దమ్ముంటే ఆధారాలను బహిరంగంగా చూపించాలన్నారు. వారు ఎన్ని కుయుక్తులు పన్నినా గిరిజనులు కాంగ్రెస్ పార్టీ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైపే ఉన్నారన్నారు. ఆ నియోజక వర్గంలోని గిరిజనులకు ఉన్న 60వేల ఓట్లలో 40వేల ఓట్లకు పైగా కాంగ్రెస్ పార్టీకి వేయించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటిని గెలిపిస్తామన్నారు. గిరిజనులపై కపట ప్రేమ చూపిస్తూ ఒక నామినేట్ పదవినైన నియోజకవర్గ వ్యాప్తంగా ఇచ్చారా? అని ప్రశ్నించారు. వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం గిరిజనులను వాడుకుని, అగ్రవర్ణాలకు పెద్దపీత వేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు ధరవాత్ బాబు నాయక్, బోడ వెంకన్న, అజ్మీర కిషోర్, బానోత్ భాస్కర్ నాయక్, ధరవాత్ నారాయణ, రూప్సింగ్, బానోత్ సురేష్, భూక్య సర్వర్ సింగ్ , బానోత్ శంకర్ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు బిఆర్ఎస్

**బూర్గంపహాడ్, అక్టోబర్ 20 (మనంన్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల అంబేద్కర్ కాలనీలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గడపగడపకు బిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టో గురించి వివరిస్తూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరిస్తామన్నారు.

రేగా కాంతారావు గకి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ లో బతుకమ్మ సంబురాలు

### – ఉత్సాహంగా పాల్గొన్న కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 20 (మనంప్రతినిధి):** శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. అన్ని శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు రంగు రంగు పూలతో తయారు చేసిన బతుకమ్మలతో పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ ఆడారు.అందరికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సంతోషంగా, ఆనందంగా ఉండాలని దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎపుడు ఉద్యోగ విధుల్లో బిజీగా ఉండే ఉద్యోగులు ఎంతో ఉల్లాసంగా బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. ఈ వేడుకల్లో జడ్పి సీఈఓ విద్యాలత, సంక్షేమ అధికారి విజేత, వైద్యాధికారి డా శిరీష, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, బిసి సంక్షేమ అధికారి ఇందిర తదితర అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ద్విచక్రాల దొంగ అరెస్ట్

**మణుగూరు, అక్టోబర్ 20 (మనం న్యూస్) :** మణుగూరు డిఎస్పీ ఆదేశాల మేరకు మణుగూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ , ఎస్ఐలు శ్రీనివాస్, రాజేష్ ఇంకా వారి సిబ్బందితో హనుమాన్ టెంపుల్ వద్ద వాహనాలు తనిఖీ



చేస్తుండగా ఎస్కే అక్బర్ తండ్రి అన్వర్, 21 సంవత్సరాలు, అశోక్ నగర్ నివాసి, మణుగూరు అతని మోటార్ సైకిల్ ని ఆపి బండి కాగితాలు అడగగా పొంతన లేని సమాధానం చెప్పాడు. దీంతో అనతనిని పోలీసులు విచారించగా కూలి పనులు చేస్తే వచ్చే డబ్బులు సరిపోక దొంగతనాలకు అలవాటు పడి ఇంతకుముందు కూడా మోటార్ సైకిళ్ళ దొంగతనం కేసులో జైలుకు వెళ్లి వచ్చినట్లు తెలిపాడు. సిబ్బంది రామారావు, వెంకటేశ్వర్లు (కడ్డీ), రామకృష్ణ షమీమ్ ఉన్నారు.

## రానున్న ఎన్నికల దృష్ట్యా మందస్తు జాగ్రత్తలు

### కరకగూడెం ఎస్ఐ రాజారాం

**కరకగూడెం, అక్టోబర్ 20 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా కరకగూడెం మండలం పూర్తి ఏజెన్సీ ప్రాంతం కావున బీడీ టీం సహాయంతో రోడ్లను కల్వర్టులను, మోరీలను అధునాతనమైన బాంబ్ డిస్పోజల్ పరికరాలతో పోలీసులు పరిశీలించారు.



ఎన్నికల విధులలో సంచరించే పోలీసులు, వాహనాలపై ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా తనిఖీలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఎన్నికలు ముగిసే వరకు ప్రతిరోజు బీ డి టీం సహాయంతో తనిఖీలు చేపడతాము అని కరకగూడెం సబ్ ఇన్స్పెక్టర్ రాజారామ్ తెలిపారు.

## తనిఖీలలో నగదు పట్టివేత

**ఆళ్లపల్లి, అక్టోబర్ 20 (మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల కోడ్ సందర్భంగా మండల పరిధిలోని అనంతోగు క్రాస్ వద్ద శుక్రవారం స్థానిక ఎస్సై రతీష్ తన సిబ్బందితో వాహనాలను తనిఖీలు చేపట్టగా, తనిఖీల్లో మండల పరిధిలోని రాఘవపురం పంచాయతీ కర్నెగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద రూ.5 లక్షల 50 వేల నగదు



ఉండటంతో ఎస్సై రతీష్ పోలీస్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. అట్టి విషయాన్ని ఎన్నికల ఫ్లయింగ్ స్కాడ్ టీమ్ గుండాల అళ్లపల్లి ఇంచార్జ్ ఏఈ గణేష్ నాయక్ కు తెలియజేయగ వెంటనే స్పందించి ఘటన స్థలానికి చేరుకొని సరైన ఆధారాలు లేకపోవడంతో పట్టకున్న నగదును స్థానిక మెజిస్ట్రేట్ తాసిల్దార్ కార్యాలయానికి అప్పగించడం జరిగిందన్నారు. కర్నిగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి ఎస్బిఐ పాయింట్ నిర్వహిస్తున్నట్లు తెలపడంతో ఆధారాలు చూపిస్తే కానీ ఇవ్వమని చెప్పారు. 24 గంటల లోపు సరైన పత్రాలు చూపించి నగదు ని తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్కాడ్ టీమ్ పాల్గొన్నారు.

## పాలస్థీనా పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడిని ఖండించాలి

**ములకలపల్లి, అక్టోబర్ 20(మనం న్యూస్):** పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ దాడిని ఖండించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం ములకలపల్లి మండలంలోని గుట్టగూడెంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ములకలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి కుంజ కృష్ణ మాట్లాడుతూ ఇజ్రాయిల్ దేశం పాలస్తీనాను ఆక్రమించుకోవడం కోసం చేస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని ప్రపంచ శాంతిని నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సవల్ల ఆదినారాయణ, సరస్వతి,కృష్ణవేణి,వంక కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా సింగరేణి బతుకమ్మ సంబురాలు

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 20 (మనంప్రతినిధి):** సింగరేణి కాలరీస్ కార్పోరేట్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యం లో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఈ రోజు ప్రకాశం స్టేడియంలో వైభవంగా సింగరేణి బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. ఈ కార్యక్రమములో సింగరేణి సేవా సమితి సభ్యులు మరియు మహిళలు బతుకమ్మ ఆటాపాటలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా డైరక్టర్ ఆపరేషన్స్ ఎన్ వి కే శ్రీనివాస్ , డైరక్టర్ మరియు ఆయన సతీమణి కల్యాణి శ్రీనివాస్, జి వేంకటేశ్వర రెడ్డి, ఆయన సతీమణి సునితా వెంకటేశ్వర రెడ్డి, జిఎం కే.బసవయ్య మరియు అంజలీ వేంకటేశ్వర రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు అపురూపంగా జరుపుకునే గొప్ప వేడుక బతుకమ్మ అని, మన సంస్కృతికి ఇది దర్పణంగా నిలుస్తుందని అన్నారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో ఒక్కొక్క రోజుకి ఒక్కొక్క పేరుతో ముద్దుగా పిలుచుకుంటారని, ఈ రోజు బతుకమ్మను వేపకాయల బతుకమ్మ అంటారని, ఆఖరున సద్దుల బతుకమ్మ తో ఈ సందోహం పూర్తవుతుందని అన్నారు. చోళుల కాలం అంతకు పూర్వం నుండి కూడా బతుకమ్మ ప్రస్తావన కనిపిస్తుందని, అంతేకాక అనేక జానపద కథల్లో కూడా రకరకాలుగా బతుకమ్మ ప్రాశస్త్యం తెలుస్తుందని తెలిపారు. అదే చారిత్రక నేపథ్యం, సాంస్కృతిక వైవిధ్యం ని ప్రతిబింబించేలా కంపెనీలో కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపి బతుకమ్మ సంబురాలను ప్రారంభిస్తున్నట్లు లాంఛనంగా ప్రకటించారు. మహిళలు



గౌరమ్మను పూజిస్తూ ప్రకృతి విపత్తుల నుంచి అందరినీ కాపాడాలని ఆకాంక్షిస్తూ గౌరీ దేవికి పూజలు చేస్తారన్నారు. ప్రకృతి లో లభించే పూలను పూజిస్తూ ఆరాధించే ఏకైక పండుగ ఇదేనని అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఈ బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న మహిళలు తెచ్చిన బతుకమ్మలలో న్యాయ నిర్ణేతలు ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు పాల్గొన్న అందరికీ ప్రోత్యహక బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమములో జిఎం (సెక్యూరిటీ) బిఆర్. దీక్షితులు, జిఎం ఈఈ అండ్ సీఎస్ అర్ కవిత నాయుడు, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, డీజిఎం(ఈ అండ్ ఎం) రాజీవ్ కుమార్, డీజీఎం పర్సనల్ వేణుగోపాల రావు, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం లు సుశీల్ కుమార్, కే.శివ కుమార్, నాగేశ్వర రావు, జికే.కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, అధికారులు, సేవా సెక్రటరీ మునీల, సెక్యూరిటీ సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని, అందిన సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు

**ములకలపల్లి, అక్టోబర్ 20(మనం న్యూస్) :** ఎన్నికల కదన రంగంలోకి బిఆర్ఎస్ శ్రేణులు యుద్ధానికి వెళ్ళే సైనికులు లాగా సిద్ధం కావాలని ఎంపి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. అశ్వారావుపేట ఎంఎల్ ఏ మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి ములకలపల్లి మండల కేంద్రంలో జరిగిన బి అర్ ఎస్ కార్యకర్తల సమావేశం లో పాల్గొన్నారు. సమావేశం అనంతరం ప్రతి గ్రామ శాఖ అధ్యక్షులతో, సర్పంచ్ తో, నాయకులతో కార్యకర్తలతో ముఖాముఖి మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.. పలు సూచనలు చేశారు... ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ఎన్నికల కదన రంగం కు కేసిఅర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ,బి అర్ ఎస్ మానిఫెస్టో లోని అంశాలు ఆయుధాలన్నారు. ప్రతి గడపకు ఈ ఆయుధాలు తీసుకొని వెళ్ళి వివరించాలన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ మూడవ సారి సిఎం పక్కా అని,అదే సందర్భంలో అశ్వారావుపేట లో ఎమ్మెల్యే గా మెచ్చా మరోసారి గెలవడం పక్కా అని అన్నారు. కార్యకర్తలు సమన్వయం తో పని చేయాలన్నారు. ఈ



సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ చేసిన అభివృద్ధి అందిన సంక్షేమమే మనల్ని గెలిపిస్తుందన్నారు. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి కార్యకర్తతో ముఖాముఖి మాట్లాడంతో....కార్యకర్తల్లో నూతన జోష్ నెలకొందిఈ కార్యక్రమంలో మండల నాయకులు,ఎంపీపీ, దమ్మపేట మండల పార్టీ అధ్యక్షుడు, దమ్మపేట జెడ్పీటీసీ,సర్పంచ్ కు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోతకు గురైన బ్రిడ్జి పనులు ప్రారంభం

### ప్రభుత్వ విప్ రేగా ధన్యవాదాలు తెలిపిన రెండు పంచాయతీల ప్రజలు.. మనం కథనానికి స్పందన...

**కరకగూడెం, అక్టోబర్ 20(మనం న్యూస్):** మండల పరిధిలోని కరకగూడెం-చిరుమళ్ల గ్రామలకు మధ్యలోగల పెద్ద వాగుపై నిర్మించిన బ్రిడ్జి చిరుమళ్ళ వైపు ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు కొతకు గురికావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సందర్శించి మరమత్తులకోసం నిధులు మంజూరు చేయించారు. వరదలు ఎక్కవగా ఉండటంతో మరమత్తులు చెపట్టలేక పోయ్యారు. ఐ టి డి ఏ పిఓ పోలింగ్ కేంద్రాలను పరిశీలించడానికి వచ్చిన సందర్భంగా పెద్దవాగు బ్రిడ్జిని పరిశీలించి త్వరగా తాత్కాలిక రహదారి ఏర్పాటు చేయాలని చెప్పడంతో ఆ పనులను శుక్రవారం ప్రారంభించారు. దీంతో రెండు గ్రామపంచాయతీల ప్రజలు సర్పంచులు ప్రజా



ప్రతినిధులు ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యపై వార్త కథనం రాసిన మనం తెలుగు దినపత్రిక కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.








# మనం మహబూబాబాద్

శనివారం | 21 | అక్టోబర్ | 2023 | పేజీలు : 02


# అమరవీరుల స్మరించుకుంటూ కొవ్వొత్తుల ర్యాలీ

**-సమాజంలో ప్రతి ఒక్కరికీ పోలీస్ సేవ అవసరం**

**- ఏ సందర్భంలోనైనా ముందు వరుసలో ఉండేది పోలీస్ మాత్రమే**

**-తొర్రూర్ డిఎస్పి వెంకటేశ్వర బాబు**



**తొర్రూర్, అక్టోబర్ 20 (మనం న్యూస్):** పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం తొర్రూర్ పట్టణం అమరవీరుల స్థూపం నుండి గాంధీ సెంటర్ వరకు పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ కొవ్వొతుల ర్యాలీ నిర్వహించారు. పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను,సేవలను గురించి ప్రజలకు తెలియజేస్తూ వారి కీర్తి ప్రతిష్టలను కొనియాడుతూ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి వెంకటేశ్వర బాబు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరుల త్యాగాలు వృథా కావన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి పోలీస్ పాటుపడాలన్నారు. ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పోలీసుల్లో స్ఫూర్తి నింపడమే అమరవీరుల సంస్మరణ దినం ఉద్దేశ్య మన్నారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ పోలీసుల సేవ ప్రతి ఒక్కరికి ఏదో ఒక సందర్భంలో అవసరం వస్తుంది. ఈ సందర్భాలలో కొన్ని కష్టమైనా, ప్రజా రక్షణ కోసం పనిచేయాల్సి వస్తుంది. ఇందులో త్యాగాలు కూడా ఉంటుంది. ప్రజా సేవకోసం ముందుండి రక్షణ కల్పించేది ఒక్క పోలీస్ శాఖ మాత్రమే. వ్యక్తిగతంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా అది బయటకు కనబడకుండా ఎంతో మంది ఇప్పటికి విధులు నిర్వహిస్తూనే ఉన్నారు. వీరి త్యాగాలను ఎప్పటికి మర్చిపోకూడదని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ జగదీశ్వర్, ఎస్ఐ రాంజీ నాయక్ , కానిస్టేబుల్ సాయికిరణ్ పోలీస్ సిబ్బంది జర్నలిస్టులు ప్రజా సంఘాలు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తా కష్టపడి పని చేస్తేనే భవిష్యత్

**ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

**మహబూబాబాద్, అక్టోబర్ 20 (మనం న్యూస్):** ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తేనే భవిషత్తు ఉంటుందని ఎమ్మెల్యే బనోతు శంకర్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం మహబూబాబాద్ మండల బూత్ స్థాయి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని నిర్ణయం తీసుకావాలన్నారు.సీఎం కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేశామని రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ముఖ్యంగ పని చేసిన గొప్ప సీఎం కెసిఆర్ అని, అలాంటి నాయకుడి నాయకత్వనికి అండగా ఉండవలసిన సమయం వచ్చిందని కారు గుర్తుకు ఓటు వేసి ముచ్చటగా మూడో సారి సీఎం కెసిఆర్ ను సీఎం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో...సర్పంచ్ లు, ఎంపిటిసిలు, భారాస నాయకులు మరియు తదితరులు ఉన్నారు.





# పాలకుర్తిలో కాంగ్రెస్ గెలిపే లక్ష్యంగా కృషి చేయాలి

**-సీటు ఎవ్వరికి కేటాయించినా కలిసి పని చేస్తాం**

**-టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్**

**డాక్టర్ యర్రంరెడ్డి తిరుపతి రెడ్డి**



**తొర్రూరు, అక్టోబర్ 20 (మనం న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా.. ఆ నిర్ణయానికి కట్టుబడి ఉండి అధిష్టానం ఎవరిని అభ్యర్థిగా నియమించిన ఎలాంటి తారతమ్య భేదాలు లేకుండా అధిష్టాన నిర్ణయమే చిరుధార్యంగా భావించి కలిసికట్టుగా పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ డాక్టర్ యర్రంరెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ డాక్టర్ యర్రంరెడ్డి తిరుపతి రెడ్డిని తొర్రూరు డివిజన్ కేంద్రంలో మర్యాద పూర్వకంగా కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ యర్రాంరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధిష్టాన నిర్ణయమే నాకు శిరోధార్యం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదల అభివృద్ధి జరగడంతో పాటు సంక్షేమ పథకాలు అందాయని, ఆనాటి సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని గుర్తుకు చేశారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ నాయకులు అందరూ సమిష్టిగా కృషి చేసి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని కోరారు. అధిష్టానం పాలకుర్తి ఎమ్మెల్యే టికెట్ రెండు లేదా మూడు రోజులలో ప్రకటిస్తుందని ఎవ్వరికి టికెట్ కేటాయించినా పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని యువతకి ఎవరికి ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. నేను రైతు కుటుంబం నుంచి వచ్చిన వాడినని ప్రజల కష్టం ఏమిటో నాకు తెలుసునని నా జీవితం పూర్తిగా పాలకుర్తి ప్రజలకు అంకితమని అన్నారు. పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని ఓడించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. పాలకుర్తిలో ఓడిన, గెలిచిన నిత్యం పాలకుర్తి ప్రజల వెంటే ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్ది అనిల్, అంజి రెడ్డి, రాంపల్లి రవి, జిలకర సుమన్, రంగయ్య, అబ్బాస్, శ్రీకాంత్, బైరి సందీప్, రావుల అశోక్, వడ్డేపల్లి సందీప్, సురేష్ నాయక్, వినయ్, లకపతి నాయక్, శంకర్ నాయక్, అనిల్, సలీమ్, పెద్ది వెంకన్న, బొమ్మకంటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మి గోశాల ఆధ్వర్యంలో రైతులకు గోవుల పంపిణీ

**కేసముద్రం, అక్టోబర్ 20(మనం న్యూస్)** : మహాలక్ష్మి గోశాల ఆధ్వర్యంలో గోవుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇనుగుర్తి మండల్ తండా గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ గోశాలలాలు తండా గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ 10మంది రైతులకు లేగదూడలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతులు గోవులను పెంచడం వలన వాటి నుంచి వచ్చే మూత్రం ద్వారా సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించి అధిక దిగుబడి పొందవచ్చు అదేవిధంగా భూసారం పెరుగుతుంది మరియు గోవులను పూజిస్తే సర్వ దేవతలను పూజించినట్లు అని పిలుపునిచ్చారు. రైతులు గోవులను పెంచే విధానం లో చూపిస్తున్న ఆదరణ బట్టి గోవులను తీసుకోవడానికి ముందుకు వస్తున్నా ఈ విధానాన్ని బట్టి తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ రైతులకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సురేందర్ మరియు గోశాల ప్రతినిధులు గోశాల అధ్యక్షులు తిరుపతిరెడ్డి రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కర్నే సోమయ్య

**తొర్రూరు, అక్టోబర్ 20 (మనం న్యూస్)**: వెలికట్ట గ్రామ పంచాయితీ పరిధిలో పాలకేంద్రం సమీపంలో ఉన్న రెడ్డి హోటల్ నిర్వాహకుడు కె.వెంకటరెడ్డి, బజాజ్ షోరూం నిర్వాహకులు కొణతం కోటిరెడ్డిల తండ్రి కొణతం జగ్గారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న తొర్రూరు మాజీ ఎంపీపీ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్నె సోమయ్య శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను సందర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అదేవిధంగా వెలికట్ట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు ప్రతి కంఠం దేవేందర్ రాజు, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్ లు సందర్శించి భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కర్నె మహేష్, కాంగ్రెస్ మండల యూత్ నాయకులు వీరమనేని రాజు, గ్రామ యూత్ అధ్యక్షులు వీరంనేని రమేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎద్దు కొమురెల్లి, యూత్,నాయకులు సాయి వెంకటేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి చేరికలు

**తొర్రూర్, అక్టోబర్ 20 (మనం న్యూస్)**: తొర్రూరు మండలం వెలికట్ట గ్రామం నుండి 20 మంది కాంగ్రెస్ పార్టీ యూత్ కార్యకర్తలు నేడు తొర్రూర్ మండల జడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్, సర్పంచ్ పోసాని పుష్పలీల సంతోష్ ,బి ఆర్ఎస్ నాయకులు బత్తుల యాకయ్య, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తక్కల పల్లి దేవేందర్, దీకొండ బాలకృష్ణ గార్ల ఆదేశాలతో గ్రామ పార్టీ యువత అధ్యక్షుడు దీకొండ సంతోష్ ,కొమ్ము వినయ్‌తో దేవరుప్పల పార్టీ కార్యాలయం లో తొర్రూరు మండలం వెలికట్ట గ్రామం నుండి కాంగ్రెస్ యూత్ లీడర్స్ భారీ ఎత్తున దయన్న సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.



# అణగారిన వర్గాల అభ్యున్నతే ధ్యేయం

## బానోత్ సుజాత మంగీలాల్

**గార్ల, అక్టోబర్ 20 (మనం న్యూస్)**: అణగారిన వర్గాల అభ్యున్నతే నా ధ్యేయమని ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షురాలు బానోత్ సుజాత మంగీలాల్ పేర్కొన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా గార్ల మండల కేంద్రంలోని స్థానిక పోస్ట్ ఆఫీస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వైయస్సార్ తెలంగాణ పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పాలకుల హయాంలో నియోజకవర్గంలోని ప్రజల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు తెలంగాణలో విద్యా వైద్యం ఉపాధి ఉద్యోగం వ్యవసాయం కోసం ప్రజలు పడుతున్న కష్టాలు అంతా ఇంతా కాదన్నారు గార్ల మండల వ్యాప్తంగా గడపగడపకు వైయస్సార్ టిడిపి పార్టీ కార్యక్రమాలను చేయడం జరిగిందని ప్రజల్లో మంచి స్పందన లభించిందని ఈరోజు నుంచి పార్టీ ఆధ్వర్యంలో ప్రచారాన్ని ఉధృతం చేస్తామన్నారు గతంలో షర్మిలమ్మ ఆధ్వర్యంలో 3800 కిలోమీటర్ల పాదయాత్రలో భాగంగా ఇల్లందు నియోజకవర్గంలో 8 రోజులపాటు పాదయాత్ర నిర్వహించారని



గార్ల పట్టణంలో భారీ ఎత్తున బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందిని ముఖ్యంగా పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి సమస్యను ఆమె దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు ఐదేళ్ల పాలనలో ప్రజలు యువకులు నిరుద్యోగులు విసికి వేసారని తెలంగాణ ప్రజల సంక్షేమం సమానత్వం స్వయం సమృద్ధి వంటి మూడు సిద్ధాంతాలతో ప్రజా ప్రస్థానంలో ముందుకు వస్తున్న వైయస్సార్ తెలంగాణ పార్టీ ఇల్లందు నియోజకవర్గంలో అఖండ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు భాను పాప కాంతారావు బాలాజీ మంగీలాల్ నజీర్ పాషా తదితరులు పాల్గొన్నారు

## బేడ బుడగ జంగాలకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలి

### –బేడ బుడగ జంగం జాతీయ ప్రధాన కార్యదర్శి పాండు



**తొర్రూరు, అక్టోబర్ 20 (మనం న్యూస్)**:రాబోయే శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు బేడ బుడగ జంగాలకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని ఆల్ ఇండియా బేడ బుడగ జంగం వెల్ఫేర్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి తూర్పాటి పాండు కోరారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ ఎస్సీ 59 కులాల్లో 3వ వంతు ఉన్న బేడ బుడగ జంగాల కులస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందలేదని, రాబోయే రోజుల్లో బేడ బుడగ జంగాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించాలని, తమ సమస్యలు పరిష్కరించే వారికి తమ మద్దతు ఉంటుందన్నారు. 25 లక్షల జనాభా ఉన్న బేడ బుడగ జంగాలు ఇప్పటివరకు ఒక్క ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ లేకపోవడం బాధాకరమన్నారు. అట్టడుగులో ఉన్న బేడ బుడగ జంగాలను వెలికి తీసిన ఘనత జర్నలిస్టులకు దక్కిందన్నారు. బేడ బుడగ జంగాలను ప్రోత్సహించిన జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు.



## చేయుత స్వచ్ఛంద సేవా సంస్థలో ఉద్యోగ అవకాశాలు

**తొర్రూరు, అక్టోబర్ 20 (మనం న్యూస్)**: స్థానిక మండల కేంద్రంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని సంస్థ ఎండి రమేష్ అన్నారు. అనంతరం సంస్థ కార్యాలయంలో ఎండి రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో హోటల్ మేనేజ్మెంట్ లో సెంట్రర్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్ (సి డి ఇ )10 పోస్టులు ఉన్నాయని అన్నారు. విద్యార్హత ఏదైనా డిగ్రీ ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ శ్రీదేవి, రాష్ట్ర కోఆర్డినేటర్ భాస్కర చారి ప్రతినిధులు సురేషు ,మహేష్, నాగరాజు కార్తీక్, పాల్గొన్నారు. వివరాలకు 9912478200 కు సంప్రదించాలని కోరారు.

## నేడు గార్లలో బిఆర్ఎస్ ఎన్నికల కార్యాలయం ప్రారంభం

**గార్ల, అక్టోబర్ 20(మనం న్యూస్)**: నేడు గార్లలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ శుక్రవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. 21-10-2023 శనివారం ఉదయం 10:00 గంటలకు గార్ల మండల కేంద్రంలో ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ ఎన్నికల కార్యాలయం స్థానిక ఏపిజివిబి బ్యాంక్ ఎదురుగా ప్రారంభోత్సవం చేయనున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు, ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వద్దిరాజు రవిచంద్ర ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ గారు, రాష్ట్ర గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మహబూబాద్ పార్లమెంట్ సభ్యురాలు మహబూబాద్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత మహబూబాద్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ బిందులతోపాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులు పాల్గొననున్నారని ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం ఉదయం 11:00 గంటలకు మర్రిగూడెంలోని శ్రీ వేట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అర్చన, పూజ కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. అనంతరం బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.



## ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి కాంగ్రెస్

### గడపగడపకు కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొన్న మండల అధ్యక్షులు మద్దసాని సురేష్

**పెద్దవంగర, అక్టోబర్ 20, (మనం మ్యాస్)** : రాహుల్ గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గడపగడపకు ఆరు గ్యారెంటీల కరపత్రాలను పంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేయబోయే ప్రజాసంక్షేమ కార్యక్రమాలు బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఆశాజనకంగా ఉంటాయని, ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారం ఏర్పాటు చేసే దిశగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ముత్యాల పూర్ణచందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దల ఉప్పలయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనపురం శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి జాను, వినోద్, మహిళా అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, నాయకులు యాకరాజు, వీరన్న, నరేష్ పాల్గొన్నారు.